ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
ఆదివారం 1-1-2026 | పేజీలు: 16

# పోలీస్ హెడ్ క్వాటర్స్‌లో సంక్రాంతి సంబరాలు

- పిల్లలకు పతంగులు, మహిళ సిబ్బందికి ముగ్గుల పోటీల నిర్వహణ
- స్వయంగా పతంగులు ఎగరేసి సంక్రాంతి వేడుకలను ప్రారం భించిన జిల్లా ఎస్పీ
- చైనా మాంజా, అసాంఘిక కార్య కలాపాలకు దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి
- ముగ్గుల పోటీలో మొదటి మూడు విజేతలకు బహుమతులు

15లో



# ఉద్యోగాల పేరిట

ఉద్యోగాల పేరిట

- ముఠా గుట్టురట్టు చేసిన పోలీసులు
- తప్పించుకొని తిరుగుతూ పట్టుబడ్డ ప్రధాన నిందితుడు
- ఐదుగురిపై ఆదిలాబాద్ వన్ టౌన్ లో కేసు, ముగ్గురి అరెస్ట్
- అనంత్ ఈ సొల్యూషన్, వి ద్యాదాన్ ఎన్జీవో ఆర్గనైజేషన్ పేరుతో నకిలీ జాబ్ మోసం
- కేంద్ర ప్రభుత్వ సి ఎస్ ఆర్ ని ధులు కాజేయాలని, నకిలీ ఉ ద్యోగాలను ఇప్పించి మోసం చేసిన ముఠా
- ఉమ్మడి ఆదిలాబాద్, వరం గల్, ఖమ్మం జిల్లాలో వందలాది మంది బాధితులు
- నిందితుల మొబైల్ ఫోన్లు, నకి లీ అపాయింట్మెంట్ ఆర్డర్స్ స్వాధీనం
- ప్రధాన నిందితులకు సహక రించిన ఏజెంట్ల పై ఇదివరకే జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ ల లో కేసులు నమోదు, అరెస్టులు, రిమాండ్.
- వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగా ల పేరిట నిరుద్యోగులకు గాలం వేసి భారీ మోసం చేసిన ము‌ఠా గుట్టు ఆదిలాబాద్ పోలీసు లు రట్టు చేశారు. తప్పించు కుని తిరుగుతున్న ప్రధాన నిం దితుడిని సైతం పట్టుకున్నారు. అదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో అయిదుగురిపై కేసు నమోదు చేసి ముగ్గురిని అరెస్ట్ చేశారు. అనంత్ ఈ సొల్యూషన్ విద్యాధన్ ఎన్జీవో పేరిట ఆర్గనైజేషన్ ఏర్పాటు చే సి ఈ నకిలీలు జాబ్ ల పేరుతో మోసం చేశారు.అబశ్రీశ్రీ కేంద్ర ప్రభుత్వ సి ఎస్ ఆర్ నిధులు కాజేయ డానికి ఉద్యోగాల పేరుతో నకి లీ ఉత్తర్వులు ఇప్పించి ఈ మూఠ మోసం చేసింది. ఈ మోసం చేసిన నిందితుల నుండి పోలీసులు మొబైల్ ఫోన్లు నకిలీ అపాయింట్మెంట్ ఆర్డర్స్ కాపీలును స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రధాన నిం దితులకు సహకరించిన ఏజెం ట్లపై ఇదివరకే జిల్లాలో పలు పోలీస్ స్టేషన్ లలో కేసులు కూడా నమోదయ్యాయి. ఇది వరకే అరెస్ట్ అయి రిమాండ్ కు కూడా పోయారు.

10లో

# సంక్రాంతి పండుగ వేళాయే

- సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లే వారు తస్మాత్ జాగ్రత్త
- ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యం
- దొంగలకు ఎలాంటి అవకాశం ఇవ్వొద్దు
- అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి
- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



12లో



16లో

# అనర్హులకు కోత అర్హులకు అక్రెడిటేషన్ కార్డులు

## ఆడపడుచులకు చీరాలను పంపిణీ చేసిన జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీ మతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు



మంచిర్యాల, 10, జనవరి ( ప్రజా జ్యోతి ): కీ. శే. కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా, ఆడపడుచు అండా-దండా మన సాగరన్న అంటూ బతుకమ్మ పండుగకు ఇవ్వవలసిన చీరలను సంక్రాంతి పండుగ సందర్భంగా మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో మంచిర్యాల నియోజకవర్గంలో శనివారం ఆడపడుచులందరికీ చీరాలను మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు పంపిణీ చేశారు . జిల్లా మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలోని మంచిర్యాల మున్సిపాలిటీ లోని వైశ్య భవన్ లో 8,9,21,22,23,24,33 వార్డుల్లోని ఆడపడుచులందరికీ చీరాలను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా సురేఖమ్మ మాట్లాడుతూ మన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు ఆరోగ్య బాగోలేక ఈ బతుకమ్మ పండుగకు చీరలు పంపిణీ చేయలేదని, ఇప్పుడు మన ఎమ్మెల్యే ఆరోగ్యం బాగవడంతో నా అక్క చెల్లెలకు సంక్రాంతి పండుగ సందర్భంగా చీరలను పంపిణీ చేయమని చెప్పారని ఆమె వివరించారు . ఈ సందర్భంగా ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి పండుగ జిల్లా వ్యాప్తంగా నిరంతర పోలీస్ పెట్రోలింగ్

**సంక్రాంతి సెలవుల్లో ఊరికి వెళ్లే...?**

**ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి -- జిల్లా ఎస్పీ నితిక పంత్**

**దీర్ఘకాలం సెలవులపై ఊరికి వెళ్లే ప్రజలు తమ సమాచారాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ నందు అందించాలి**



ఆసిఫాబాద్, జనవరి 10 (ప్రజాజ్యోతి): రాబోయే సంక్రాంతి పండుగ సందర్భంగా కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రజలు సెలవులకు తమ స్వగ్రామాలకు, ఇతర పట్టణాలు మరియు దూర ప్రాంతాలకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో, ఇళ్లకు తాళం వేసి వెళ్లే సమయంలో దొంగతనాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ నితిక పంత్ ప్రకటనలో ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..సంక్రాంతి పండుగలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా నిరంతర పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు. పండుగల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు చర్యలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ప్రయాణానికి వెళ్లే ముందు తమ సమాచారాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ నందు పొందుపరచాలని అన్నారు. తమ ఇళ్లను సురక్షితంగా ఉండేలా, పలు జాగ్రతలు తీసుకోని, ఇంటికి తాళాలు వేయాలని అన్నారు. విలువైన వస్తువులు, నగదు మరియు బంగారాన్ని ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచాలని సూచించారు. అలాగే పొరుగువారికి లేదా సమీప బంధువులకు తమ ప్రయాణ వివరాలు తెలియజేయాలని, అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వడం ద్వారా అదనపు భద్రత పొందవచ్చని పేర్కొన్నారు. దొంగతనాలను నివారించేందుకు ప్రజలు తప్పనిసరిగా వ్యకగత జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ కోరారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.ప్రజలు జాగ్రత్తలు పాటించి, సంక్రాంతి పండుగలను సురక్షితంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

## పెండింగ్ లో ఉన్న కరువు భత్యం, వేతన సవరణ ,మంజూరు చేయాలి:ఎమ్మెల్యే

ఆసిఫాబాద్, జనవరి 10 (ప్రజాజ్యోతి): ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం ఆసిఫాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులతో కలిసి నూతన సంవత్సరం 2026 డైరీ క్యాలెండర్ ను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవలక్ష్మి మాట్లాడుతూ.. ఉద్యోగ ఉపాధ్యాయులకు కేసీఆర్ ఇచ్చిన ఐదు శాతం మధ్యంతర భృతి ఇంటిరియం రీలీఫ్ ఇప్పుడు వరకు తీసుకుంటున్నారన్నారు. పిఆర్సి ఇంతవరకు ప్రకటించలేదని తెలిపారు. పెండింగ్లో ఆరుకరువు బత్యాలు ఉన్నాయని, ఉద్యోగ ఉపాధ్యాయులకు వేతన సవరణను మరియు పెండింగ్లో ఉన్న కరువు బత్యాలు మరియు పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని , ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా కృషి చేయాలని తెలిపారు. సర్వీసు ఉపాధ్యాయులకు టేట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని పేర్కొన్నారు. శ్రీనివాసరావు, అనిల్ కుమార్, నరసింహాచారి , శ్రావణ్ కుమార్,ఇస్లావత్ గోర్ సింగ్,సోనేరావు,ఉప్రే వినేష్,రతన్,విజయేష్, ప్రవీణ్, వినోద్, గుండు యాదగిరి, కుమురం శ్రీను,జాడి శ్రీనివాస్, సాంబశివరావు, ఉదయ బాబు ఇందారపు ప్రకాష్,ఓం ప్రకాష్ ,శ్రీలత, సునిత, సుజాత, గంగాభవాని, శ్రీలత, కవిత, తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీకి పలు సమస్యల పరిష్కారం కోసం వినతి



ఆసిఫాబాద్, జనవరి 10 (ప్రజాజ్యోతి): ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల ఉమ్మడి ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ నగేష్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్. పలు సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. కెరమెరి మండలం ఉమ్రి ఎక్స్ రోడ్ నుంచి పరంధోలి తండా వరకు బీటీ రోడ్డు వేయుటకు అటవీ శాఖ అనుమతులు మంజూరు కోసం చొరవ తీసుకోవాలని అన్నారు. పరంధోలి, ముకదంగూడా గ్రామ పంచాయతీ గ్రామాలకు త్రీఫేస్ విద్యుత్ లైన్ వేయుటకు అటవీ శాఖ అనుమతులు మంజూరు ఇప్పించేందుకు చొరవ తీసుకోవాలని కోరారు. శంకర్ లొద్ది,మహారాజ్ గూడ గ్రామాలలో సిగ్నల్ సమస్య పరిష్కారం గురించి బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్లు ఏర్పాటు చేసేలా చొరవ తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

## అక్రమ డిప్యూటేషన్ రద్దు పరచాలి




కొమరం భీం జిల్లా ప్రతినిధి జనవరి 10 ప్రజా జ్యోతి: కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో గల డిసిహెచ్ఎస్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు జీవో నెంబర్ 317 ప్రకారం మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి డిసిహెచ్ఎస్ కార్యాలయానికి బదిలీ కావడం తెలంగాణ ప్రభుత్వ నిబంధనల ప్రకారం జీవో నెంబర్ 317 క్రింద డిప్యూటేషన్లు ఇవ్వడానికి వీలు లేదు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగులు మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి డిసిహెచ్ఎస్ కార్యాలయం నుండి ఆసిఫాబాద్ జిల్లా డిసిహెచ్ఎస్ కార్యాలయానికి బదిలీ పై ఇట్టి అక్రమ డిప్టేషన్ను రద్దు పరచాలని లేదా తమను కూడా ఇట్టి 317 జీవోను పక్కనపెట్టి ఇతర జిల్లాల నుండి తమ సొంత జిల్లాలకు బదిలీ చేయాలని ఇతర శాఖలోని ఉద్యోగస్తులు పై స్థాయి అధికారులను కోరుతున్నారని సమాచారం ఇలాంటి అక్రమ డిప్టేషన్ లపై ఉన్నత స్థాయి అధికారులు దృష్టి సారించాలని ఇతర శాఖ ఉద్యోగస్తులు కోరుతున్నారు


## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా

**కోడిపందాలు,పేకాట అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు :జిల్లా ఎస్పీ నితిక పంత్**



ఆసిఫాబాద్, జనవరి 10 (ప్రజాజ్యోతి): పేకాట,కోడిపందాలు నిర్వహించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా నితిక పంత్ శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ఒక ప్రకటనను విడుదల చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నిరంతర వాహన తనిఖీలు, గస్తీని ముమ్మరం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మహారాష్ట్ర సరిహద్దు లో గల పోలీస్ స్టేషన్లలో పనిచేసే పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. పట్టుబడిన నిందితులపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులందరికి ఆదేశాలివ్వడం జరిగిందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో లేదా డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు.

# జాతరకు ముస్తాబవుతున్న కేతేశ్వర కంకాలమ్మ శివాలయం



**వీర్లగుట్టపై వెలసిన శ్రీ కేతేశ్వర కంకాలమ్మ శివాలయం**

**జాతరకు అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ**

**జన్నారం,జనవరి10(ప్రజాజ్యోతి) :** జన్నారం మండలం పొన్కల్ మేజర్ పంచాయతీలో గల వీర్ల గుట్టపై వెలసిన శ్రీ కేతేశ్వర కంకలమ్మ శివాలయం జాతరకు ముస్తాబవుతుంది. ప్రతీ సంవత్సరం పుష్య మాసంలో జరగనున్న ఈ జాతరకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాతో పాటు కరీంనగర్, హైదరాబాద్ నుంచి భక్తులు తరలి వస్తుంటారు. వీర్ల గుట్టపై స్వయంబు శివలింగం వెలసి ఉంది. అట్టి స్వామి వారితో పాటు అనేక దేవతా మూర్తులు కొలువుదీరి ఉన్నాయి. అందులో వినాయకుడు, కేతేశ్వర స్వామి, కంకలమ్మ, శ్రీ సరస్వతి మాత, ఆంజనేయ స్వామి, నల్ల పోచమ్మ, నాగదేవత మూర్తులు కొలువుదీరి ఉన్నారు. ఇట్టి దేవతలకు గత 11 సంవత్సరాలుగా వైభవంగా అందరిని ఆకట్టుకునే విధంగా జాతర జరుగుతుంది. ఈ నెల 9న సష్టిశివలింగ సహిత హరిహర దేవతలకు పంచామృతాభిషేకం, తీర్థ ప్రసాదంలు, ద్వజారోహనం, అలాగే 10న సప్తమి శివలింగ సహిత దేవతలకు పంచామృతాభిషేకం, తీర్థ ప్రసాదాలు, సాయంత్రం 4 గంటలకు పుర వీధులలో ఉత్సవ విగ్రహాలు వాహనంలో ఊరేగింపు నిర్వహిస్తారు. 11న చివరి రోజైన ఆదివారం 12వ వార్షికోత్సవం శ్రీ కేతేశ్వర కంకాలమ్మ దేవతల నవమి వార్షికోత్సవం జరుగును. కోరుకున్న వారికి కొంగు బంగారమై వివాహం, సంతానం, ఉద్యోగ, వ్యాపార సమస్యలు మొదలగు వాటి గురించి మొక్కుకొని ముడుపులు కట్టుకున్న అనాతి కాలంలోనే నెరవేరుతాయనే నమ్మకం ప్రతీ ఒక్కరిలో ఏర్పడింది. ఆలయానికి కేటాయించిన ఎకరం 20 గుంట భూమిలో వాస్తు ప్రకారంగా వివిధ వేవతల ఆలయాలను దాతల సహకారంతో నిర్మించారు.



ఆలయ నిర్మాణ గోపురాన్ని శ్రీ పట్టాభి రామాలయ చైర్మన్ మిక్కిలినేని పద్మజ రాజశేఖర్ నిర్మించారు. అదే విధంగా ఆలయ జలదాత ప్రవాస భారతీయులు నూకల సౌజన్య శ్రీతర్రెడ్డి, అలాగే ఆలయ షెడ్ దాత గాదె కీర్తి సురేష్ కుమార్రెడ్డి, ఎన్ నిరంజని, దేవేందర్రెడ్డి, కమ్యునిటీ హాల్ నిర్మాణ దాత ధర్మపురికి చెందిన చింత లక్ష్మి లింగయ్య, ప్లాట్ ఫారం నిర్మాణ దాత మాదాడి హరిత పూర్ణచందర్రావు, నల్ల పోచమ్మ ఆలయ నిర్మాణ దాతలు చిలువేరి గంగమణి నర్సయ్య, గడ్డం నీలిమ భానుకిరణ్, సరస్వతి ఆలయ నిర్మాణ దాతలు చిలువేరు భూదేవి ఆశన్న, మాదిరె లక్ష్మి, కీ.శే పోచయ్య, గణపతి ఆలయ నిర్మాణ దాత ఊరె బాలయ్య, హనుమాన్ ఆలయ నిర్మాణం కనికరపు నర్సయ్య, నవగ్రహాల ఆలయ నిర్మాణం పిల్లి సుజాత మల్లయ్య నిర్మాణాలు చేపట్టి పూర్తి చేశారు. ఆలయంలో గత కొన్ని సంవత్సరాలుగా పూజారి శ్రీశ్రీ భూమయ్య స్వామి నిత్యం క్రమం తప్పకుండా భక్తులకు అందుబాటులో ఉంటూ పూజలు చేస్తుంటారు. 11న జరగనున్న జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమయ్యారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు జన్నారంకు చెందిన నగురు అంజయ్య శంకరవ్వ, నగురు శ్రీకాంత్, నగురు వరుణ్ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# చిన్నారుల చిరునవ్వుల్లో సంక్రాంతి సందడి

**మందమర్రి శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు వేడుకలు**



**మందమర్రి టౌన్ జనవరి 10 ప్రజా జ్యోతి:** మందమర్రి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తుగా నిర్వహించిన సంక్రాంతి వేడుకలు చిన్నారుల చిరునవ్వులతో, ఉత్సాహంతో సందడిగా సాగాయి. భారతీయ సంప్రదాయాలు, పండుగల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించామని పాఠశాల ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల రంగవల్లులు, పండుగ అలంకరణలతో ముస్తాబు చేశారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగల విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద నృత్యాలు, పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు చేసిన కోలాటాలు, సంక్రాంతికి సంబంధించిన ప్రదర్శనలు పండుగ వాతావరణాన్ని మరింత ఉట్టిపడేలా చేశాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ సంక్రాంతి రైతుల కష్టానికి గౌరవం తెలిపే పండుగ అని, ఐక్యత, సహకారం, కృతజ్ఞత భావాన్ని పెంపొందించే పండుగగా విద్యార్థులు భావించాలని సూచించారు. విద్యతో పాటు సంస్కారాలు సాంప్రదాయాలు కూడా ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని ముందస్తు సంక్రాంతి ముందస్తు వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.



## రాష్ట్ర స్థాయి పమంచిర్యా కిష్టాపూర్ విద్యార్థిని ఎంపిక

**జన్నారం,జనవరి10(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో మండలంలోని కిష్టాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని ఆకుల అనన్య ఒలంపియాడ్ లో ప్రథమ స్థానం పొంది రాష్ట్రస్థాయికి ఎంపికయింది.అలాగే జూనియర్స్ విభాగం ఉపన్యాస పోటీల్లో ఏడో తరగతి అమ్మాయి ఆకుల అనుశ్రీ జిల్లాలో రెండవ స్థానం పొందినదని ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న తెలిపారు. విద్యార్థినులను మరియు గైడ్ టీచర్స్ దాముక కమలాకర్, బానావత్ ప్రకాష్, డి.మణెమ్మ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న ,పాఠశాల ఉపాధ్యాయులు జాడి మురళి,గోవర్ధన్, రాజన్న, బుచ్చి లింగయ్య, నగేష్, జ్యోతిశీల. నరహరి శర్మ, కాంతయ్య శ్రీనివాస్, రజిత రాణి, సుస్మిత, అజీమ్. స్వప్న తదితరులు అభినందించారు.

# నెలకొన్న సమస్యలన్నీ కొసమెరుపు గానే ఉన్నాయని ప్రజల భావన



**ఆసిఫాబాద్, జనవరి 10 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండల కేంద్రంలోని డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయాలని కాలనీ వాసులు వేడుకుంటున్నారు. పలు కాలనీల్లో డ్రైనేజీ మురికి కాలువల్లో అనేక మురుగునీరు, చెత్తాచెదారం పేరుకుపోయిందని స్థానికులు తెలిపారు.చెత్తాచెదారంతో డ్రైనేజీల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. డ్రైనేజీ సమస్యతో సతమతమవు తున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా నామమాత్రంగా శుభ్రపరిచి చేతులు దులుపుకుంటున్నారని, పెడచెవిన పపెడుతున్నారని పేర్కొన్నారు.ఈ సమస్యలను పలుమార్లు గతం నుంచి ప్రజాప్రతినిధులకు , సంబంధిత అధికారులకు, పంచాయతీ కార్యదర్శికి చెప్పినా ఏ చేస్తాం..పో..ఏ చేస్తాం లే ఇక్కడి నుంచి వెళ్లిపోండి అనే మాటలతో నిర్లక్ష్యంగా సరిపెడుతున్నారని ఆరోపించారు. పూడిక తీశాకా పలు గ్రామాల్లో రోడ్డుపై చెత్తాచెదారం, డ్రైనేజీలపైనే పడకేసిన వైన్యం లేకపోలేదన్నారు.మురుగు నీరు పారకుండ కాలువలు దుర్వాసతో కంపు కొడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దోమలు, ఈగలు వ్యాపించి అనేక రోగాలకు దారితీసే అవకాశాలు ఉన్నాయని గమనార్హం. పరిశుభ్రతతో కాకుండా మండల కేంద్రంలో పలు కాలనీల్లో అపరిశుభ్రతతో అద్వాన్నంగా ఉన్నాయన్నారు.నూతన సర్పంచ్ లు పనులు చేయిపిస్తున్నా నెలకొన్న సమస్యలన్నీ కొసమెరుపు గానే ఉన్నాయని ప్రజలు భావిస్తున్నారు. అధికారులు స్పందించి అద్వాన్నంగా ఉన్న డ్రైనేజీ మురికి కాలువలను శుభ్రం చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు



**జన్నారం,జనవరి10(ప్రజాజ్యోతి):** జన్నారం మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శనివారం రోజున సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో సంప్రదాయాలకు ప్రతీకగా గ్రామీణ సంస్కృతి (ఎఅశ్రీశ్రీఖ్రవ జఐశ్రీఐతీవ) ను సజీవంగా రూపకల్పన చేశారు.అంతేకాకుండా గ్రామీణ జీవన విధానాన్ని ప్రతిబింబించేలా వివిధ వృత్తుల పనులను స్టాల్స్ రూపంలో ఏర్పాటు చేసి, వాటి ప్రాముఖ్యతను చిన్నారులకు వివరించారు. భోగి పండుగ సందర్భంగా భోగి మంటలు, భోగి పండ్లు, గంగిరెద్దులు, ఎడ్లబండ్లు, రైతు చేసే పనులు, వ్యవసాయానికి సంబంధించిన సంప్రదాయాలు వంటి అంశాలను ప్రత్యక్షంగా చూపిస్తూ పిల్లలకు అవగాహన కల్పించారు.ప్రతి స్టాల్ వద్ద పిల్లలు చురుకుగా పాల్గొని, గ్రామీణ జీవన విధానం, రైతు ప్రాముఖ్యత, సంప్రదాయ పండుగల విలువలను ఆనందంగా నేర్చుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాలపై ప్రేమ, గౌరవం పెంపొందించాలనే ఉద్దేశ్యంతో పాఠశాల యాజమాన్యం ఈ వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కస్తూరి సతీష్ కుమార్ మాట్లాడుతూ, పండుగలు కేవలం ఆనందానికే కాకుండా మన సంస్కృతి, జీవన విలువలను పిల్లలకు చేరువ చేసే సాధనమని పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల సర్వాంగీణ అభివృద్ధికి దోహదపడతాయని, విద్యార్థుల కోసం ఇంత చక్కటి కార్యక్రమాలు నిర్వహించిన శ్రీకృష్ణవేణి పాఠశాల యజమాన్యాన్ని అభినందించారు .సంక్రాంతి సంబరాలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఉత్సాహభరిత పాల్గొనడంతో పండుగ వాతావరణంలో ముగిశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వావిలాల రాజేందర్ ,లయన్స్ క్లబ్ సభ్యులు అంజ్యూత్ రావు, సైన్స మల్లేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎథిక్ అకాడమీలో గ్రామీణ శోభతో సంక్రాంతి వేడుకలు



సంప్రదాయ వస్త్రధారణలో ఆకట్టుకున్న విద్యార్థులు

**మంచిర్యాల, 10, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా జన్మభూమి నగర్‌లోని ఎథిక్ అకాడమీ పాఠశాలలో శనివారం సంక్రాంతి పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు . విద్యార్థులంతా సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత సజీవంగా తీర్చిదిద్దారు. బొమ్మల కొలువు, పంట సామగ్రి, మట్టి పాత్రలు, సంప్రదాయ అలంకరణలు వంటి పండుగకు సంబంధించిన అన్ని వస్తువులను ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ చరణ్ రెడ్డి మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ నిజమైన గ్రామీణ ఆత్మను పిల్లలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో పాఠశాల ప్రాంగణంలో నేడు గ్రామీణ వాతావరణాన్ని సృష్టించామన్నారు . మూడు రోజుల పాటు భోగి, సంక్రాంతి, కనుమ (పొంగల్) పండుగల ప్రాముఖ్యతను తెలియజేస్తూ వివిధ కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు . ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచుకున్నారు. ఈ విధమైన వేడుకల ద్వారా పిల్లల్లో మన భారతీయ సంప్రదాయాల పట్ల ప్రేమ, గౌరవం పెంపొందించడమే తమ లక్ష్యమని ఎథిక్ అకాడమీ డైరెక్టర్ చరణ్ రెడ్డి అన్నారు.



# చికిత్స పొందుతూ యువకుడి మృతి.



**లక్షెట్టిపేట, జనవరి10 (ప్రజా జ్యోతి) :** మున్సిపాలిటీలోని పరిధిలోని గంపలపల్లికి చెందిన అగ్గు రమేష్ ( 32) అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని చికిత్స పొందుతూ శనివారం కరీంనగర్ ఆసుపత్రిలో మృతి చెందినట్లు ఎస్సై గోపతి సురేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం,మృతునికి మానసిక పరిస్థితి బాగోలేక గత పది సంవత్సరాల నుండి కరీంనగర్ లోని ప్రశాంతి ఆసుపత్రిలో వైద్యులకు చూయించుకొని మందులు వాడుతున్నడన్నారు. మందులు వాడిన తన మానసిక పరిస్థితి బాగుపడలేదన్నారు. తరచుగా ఆయనే చనిపోతానని అందరం ఒకసారి చనిపోయే వాళ్ళం అంటూ చెప్పేవాడని, గత కొన్ని సంవత్సరాల క్రితం ఇలానే అంటూ ఆత్మహత్యకు పాల్పడగా కుటుంబ సభ్యులు గమనించి ఆసుపత్రిలో చికిత్స చేయించారన్నారు. అదే క్రమంలో ఈనెల 8న ఉత్కూర్ శివారులోని వాళ్ళ సొంత పొలంలో గడ్డికి కొట్టే మందు తాగి ఇంటికి వచ్చి వాంతులు చేసుకొని కుటుంబ సభ్యులకు మందు తాగిన విషయం చెప్పడంతో కుటుంబీకులు స్థానికుల సాయంతో తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడన్నారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారన్నారు. మృతుని భార్య పెంకర్ల ప్రోసూష అలియాస్ అగ్గు లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



## ఉపాధి హామీ చట్టం పునరుద్ధరణకు కాంగ్రెస్ ఆందోళన!

- గ్రామీణ పేదల హక్కుల కోసం ఆందోళన చేపట్టనున్న కాంగ్రెస్
- ఉపాధి హామీని నిర్వీర్యం చేయొద్దు -- కాంగ్రెస్ హెచ్చరిక
- వీబీజీ రామ్‌జీ చట్టం వెంటనే రద్దు చేయాలి -- ఆత్రం సుగుణక్క

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 10 ప్రజా జ్యోతి:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి! కేంద్రం తీసుకొచ్చిన వీబీజీ రామ్‌జీ చట్టం వెంటనే రద్దు చేయాలి! కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క శనివారం డీసీసీ కార్యాలయంలో మీడియా సమావేశంలో దీని పట్ల ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. గ్రామీణ పేదలు, కూలీలు, రైతుల జీవనాధారమైన ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం చట్టాల ద్వారా నిర్వీర్యం చేయడం ప్రజావ్యతిరేకం అని విమర్శించారు. ఈ చట్టం ద్వారా కార్పొరేట్ విధానాలను అమలు చేయాలనే ప్రయత్నం జరుగుతోందని హెచ్చరించారు. ఆత్రం సుగుణక్క తెలిపారు: “ఈ చట్టాన్ని ఉపసంహరించేవరకు, జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు, నిరసనలు, ఉద్యమాలు కొనసాగుతాయి. గ్రామీణుల హక్కులను కాపాడడమే మా లక్ష్యం!” సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యామ్ నాయక్, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ ఇరుకుల్ల మంగ, పలు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవర్ ప్లాంట్‌ను సందర్శించిన డైరెక్టర్ తిరుమల రావు

**జైపూర్, జనవరి 10 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌ను సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) తిరుమల రావు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్టీపీపీ ఈడీ సిహెచ్. చిరంజీవి డైరెక్టర్‌కు పూల మొక్కను అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ మేరకు 1,800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణ పనులను స్వయంగా పర్యవేక్షించారు. ఇందులో భాగంగా 800 మెగావాట్ల ప్లాంట్‌కు సంబంధించిన బాయిలర్, బీటీపీ పనుల పునాది దశలను పరిశీలించారు. అలాగే ప్లాంట్ నిర్మాణంలో భాగస్వాములైన బీహెచ్ఈఎల్, కెపీసీ, పవర్‌మెక్ సంస్థల అధికారులతో మాట్లాడి పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. 1,800 మెగావాట్ల ప్లాంట్ కోఆర్డినేటర్ ఎం.వి. వేణుగోపాల్ ప్లానింగ్ డయాగ్రామ్ ద్వారా నిర్మాణ పనులు ఎంతవరకు పూర్తయ్యాయో డైరెక్టర్‌కు వివరించారు. అనంతరం అక్కడ నిర్మించిన సైట్ ఆఫీస్, ఫస్ట్ ఎయిడ్ సెంటర్, రక్షణ విభాగం, వివిధ ఏజెన్సీల కార్యాలయాలను సందర్శించారు.అదనంగా 2 600 మెగావాట్ల ప్లాంట్‌కు సంబంధించిన కూలింగ్ టవర్లను పరిశీలించిన డైరెక్టర్, వాటికి అవసరమైన మరమ్మత్తులను సకాలంలో పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. తదుపరి పరిపాలన భవనంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న డైరెక్టర్, ప్రస్తుతం కొనసాగుతున్న 1 800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణ పనుల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇదే ఉత్సాహంతో పనులు వేగంగా పూర్తిచేయాలని అధికారులను ప్రోత్సహించారు.అలాగే ప్లాంట్ ఆవరణలో ఉన్న తాత్కాలిక పాఠశాల భవనాన్ని పరిశీలించిన ఆయన, వచ్చే మార్చి నాటికి భవనానికి సంబంధించిన అన్ని రకాల మరమ్మత్తులను పూర్తిచేయాలని ఆదేశించారు.



## యువతకు నైపుణ్యాలు, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ ,పలు సాఫ్ట్వేర్ నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది

ఆర్.డి.ఓ జి. శ్రీనివాస్ రావు

మంచిర్యాల, 10, జనవరి ( ప్రజా జ్యోతి ): యువతకు నైపుణ్యాలు, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ ,పలు సాఫ్ట్వేర్ నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ,యువత ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీలో అప్డేట్ కావాలని శరత్ చంద్ర రఘువరన్ యువతరానికి ఆదర్శమని ఆర్.డి.ఓ జి. శ్రీనివాస్ రావు అన్నారు .మంచిర్యాల జిల్లా కేంద్రంలోని చున్నం బట్టి వాడలో నూతనంగా నెలకొల్పబడిన "నెక్స్టెరా" మంచిర్యాల డిప్యూటీ కలెక్టర్ ఆర్డిఓ జి. శ్రీనివాస్ రావు ,రాష్ట్ర పర్యావరణ వాల్టా చట్టం సభ్యుడు, సైకాలజిస్ట్,రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ , ఐజా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఎం. తిరుపతిరెడ్డి, టీఎస్జీవోస్ అధ్యక్షులు గడియారం శ్రీహరి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంచిర్యాలలో ఐ.టి కంపెనీ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఇది సమకాలిన యువతకు నైపుణ్యాలు, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ ,పలు సాఫ్ట్వేర్ నైపుణ్యాలు పెంపొందించు కోవడానికి ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. మంచిర్యాలలో ఐ.టి కంపెనీ సేవలు అందుబాటులోకి తెచ్చిన మేనేజింగ్ డైరెక్టర్లు ఎం శరత్ చంద్ర, సి హెచ్ రఘువరన్లను ప్రత్యేకంగా అభినందించారు. ఇంకా అతిథులు మాట్లాడుతూ, నేటి యువత అధునాతన టెక్నాలజీ, ఐ.టి.పై అవగాహన కలిగి ఉండటం ఎంతో



అవసరం అన్నారు. కంపెనీ మోటివేషన్ స్పీకర్ సైకాలజిస్ట్ గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ, జీవితంలో ఆత్మవిశ్వాసంతో స్వశక్తితో ఎదగడానికిఐ .ఐ టెక్నాలజీ ఎంత అవసరమని, టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలి కానీ తప్పుగా వినియోగించకూడదన్నారు. మంచిగా యువతకు "న్యూ ఎరా టెకు ఆదర్శనీయమని ప్రశంసించారు. ఐజా కళాశాల ప్రిన్సిపల్ తమ కాలేజీ విద్యార్థి సాఫ్ట్వేర్ కంపెనీ పెట్టడం ఎంతో గర్వకారణం అన్నారు. మేనేజింగ్ డైరెక్టర్లు డైరెక్టర్ శరత్ చంద్ర మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లా తో పరిసరాల యువతకు అందుబాటులో ఉండే విధంగా కంపెనీ సేవలు కొనసాగిస్తామని కంపెనీ లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రో .డా. రాజేష్. సివి రామన్ కాలేజీ ప్రిన్సిపాల్ నరసయ్య, కంపెనీ ఫ్యాకల్టీ సదన్, పూర్ణిమ, మనీషా, సంపూర్ణ గాయత్రి, ఎల్ఐసి అధికారులు ఏం. రాందాస్, ఆర్.రాజేశం, రాజేశం గౌడ్ వివిధ కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్యామ్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లోకి మెంగ్రే మోహన్

శ్యామ్ నాయక్ నాయకత్వంపై నమ్మకంతో కాంగ్రెస్‌లో చేరిన మెంగ్రే మోహన్

ఆసిఫాబాద్ టౌన్ జనవరి 10 ప్రజా జ్యోతి: ఆసిఫాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, పార్టీలకు అతీతంగా ఆదివాసీ గిరిజనులు, బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతే తన ప్రధాన లక్ష్యమని ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి శ్యామ్ నాయక్ స్పష్టం చేశారు. శ్యామ్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మెంగ్రే మోహన్ (దస్నాపూర్) కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేసే వారిని ఎప్పుడూ స్వాగతిస్తానని తెలిపారు. పదవులను లెక్కచేయకుండా ప్రజాసేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్నానని, ఆసిఫాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మెంగ్రే మోహన్‌కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మెంగ్రే మోహన్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీలో పనిచేసినప్పటికీ తగిన గుర్తింపు లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు



తెలిపారు. ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యామ్ నాయక్ విద్యావంతుడిగా, పదవులపై ఆశ లేకుండా నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమై ఉండటం తనను ఆకర్షించిందన్నారు. శ్యామ్ అన్నగారి మీద నమ్మకం ఉంచి, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ప్రజల కోసం పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవీందర్, ఆత్మ చైర్మన్ గద్దల సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుదర్శన్ గౌడ్, జై నూర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖీద్, ఆత్మ చైర్మన్ రమేష్, అలాగే కాంగ్రెస్ నాయకులు విజయ్, వెంకట్, రెడ్డి, నిజాం, బాలు, హరీష్, వెంకటేష్, శ్రీకాంత్, శశి తదితరులు పాల్గొన్నారు.

## గర్మిళ్ళ శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాటశాలలో ముందస్తు సంక్రాంతి పండగ వేడుకలు

మంచిర్యాల, 10, జనవరి ( ప్రజా జ్యోతి ): మంచిర్యాల పట్టణం గర్మిళ్ళ లోని ఓవర్ బ్రిడ్జి దగ్గర గల శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాటశాలలో ముందస్తు సంక్రాంతి పండగ వేడుకలను ఘనంగా నిర్వహించారు .పాటశాల పధాన ఆచార్యులు శ్రీమతి రజని నేతృత్వం లో పాఠశాలలో ఈ ముందస్తు సంక్రాంతి సంబరాలను జరిపారు . ఈ సందర్భంగా సంక్రాంతి పండగ కు సంబధించిన పిండి వంటలు , చిన్నారి విద్యార్థుల వేష ధారణలు ఇతర కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి . పాఠశాల ప్రభంధ కారిని అధ్యక్షులు చందూరి మహేందర్ పాల్గొని కబడ్డీ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అలాగే విజ్ఞాన మేళలో గెలిపించిన బహుమతులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కసోజుల సదాశివరావు , ఆచార్యులు, విధ్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.





## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ ఆక్ట్ ను ఏర్పాటు చేయాలని మోకాళ్లపై నిరసన

మంచిర్యాల, 10, జనవరి ( ప్రజా జ్యోతి ): మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ ఆక్ట్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం మోకాళ్లపై నిలుచొని నిరసన వ్యక్తం చేశారు. నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశంలో రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా బీసీల సామాజిక రక్షణ భద్రతకై ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ చట్టం లాగే బీసీల సామాజిక రక్షణ ,భద్రత కోసం బీసీ ఆక్ట్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నప్పటికిని కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీల అట్రాసిటీ చట్టాన్ని తీసుకు వస్తున్న తరుణంలో చంద్రబాబుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు . అలాగే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల అట్రాసిటీ చట్టాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేసి బీసీల పక్షాన నిలబడాలని కోరుతున్నామని, బీసీలలో అనేక కులాలు కుల వివక్షకు గురైన కులాలు ఉన్నాయన్నారు . సామాజిక భద్రత లేని కులాలు దేశంలో రాష్ట్రంలో అనేకంగా ఉన్నాయని , వీటిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, పాకపూరి భీమేష్, వేముల అశోక్, అంకం సతీష్, మాదరబోయిన నరసయ్య, చంద్రగిరి చంద్రమౌళి , తదితరులు పాల్గొన్నారు.

## బిఎంఐ జిల్లా కన్వీనర్‌గా కుసుమ విజయ నియామకం

ఆసిఫాబాద్ టౌన్ జనవరి ప్రజా జ్యోతి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ముందుకు తీసుకువెళ్తున్న భీమ్ మిషన్ ఐడియాలజీ (బిఎంఐ) కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కన్వీనర్‌గా కుసుమ విజయను నియమించారు. హైదరాబాద్‌లోని బిఎంఐ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు దామాల సర్వయ్య, ప్రధాన కార్యదర్శి మసాదే లక్ష్మి నారాయణ కలిసి కుసుమ విజయకు జిల్లా కన్వీనర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్వయ్య మాట్లాడుతూ ఆసిఫాబాద్ జిల్లాలో గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా స్థాయిలో యూత్ విభాగం, మహిళా విభాగం, కల్చరల్ విభాగం వంటి కమిటీలను కూడా నియమించుకోవాలని తెలిపారు. దళిత సమాజాన్ని విద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాల్లో బలోపేతం చేయడమే బిఎంఐ లక్ష్యమని ఆయన అన్నారు. జిల్లా యువత, మహిళలతో కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సును జిల్లా కేంద్రంలో బిఎంఐ ఆధ్వర్యంలో త్వరలోనే నిర్వహించేందుకు నిర్ణయించామని తెలిపారు.



# బొగ్గు అధికారులకు మహారత్న వేతన అప్‌గ్రేడ్‌లను సిఫార్సు చేసిన కమిటీ

- గణనీయమైన ఉపశమనంతో కూడిన లాభం
- ఆమోదం కోసం అధికారుల ఎదురుచూపులు

**మంచిర్యాల, 10, జనవరి ( ప్రజా జ్యోతి ):** జబల్‌పూర్ హైకోర్టు నుంచి బొగ్గు అధికారులకు గణనీయమైన ఉపశమనం లభించింది. వేతన వ్యత్యాస కేసు విచారణ సందర్భంగా, బొగ్గు మంత్రిత్వ శాఖ తరపున వాదిస్తున్న అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్, వేతన వ్యత్యాసానికి సంబంధించి కమిటీ సిఫార్సుకు బొగ్గు మంత్రి ఆమోదం తెలిపిన కాపీని సమర్పించారు. బొగ్గు అధికారులకు మహారత్న వేతన అప్‌గ్రేడ్‌లను కమిటీ సిఫార్సు చేసింది. బొగ్గు మంత్రిత్వ శాఖ ఈ సిఫార్సును ఆమోదించింది. దీన్ని ఎలా అమలు చేయాలి, బకాయిలను ఎలా చెల్లించాలి అనే దానిపై కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్ ) యాజమాన్యం నిర్ణయం తీసుకుంటుందని పేర్కొంది. దీనికి సిఐఎల్ న్యాయవాది ఎనిమిది వారాల సమయం కోరారు, దాంతో ఈ విషయం గణనీయమైన చర్చకు దారితీసిందని చెప్పాలి . కాగా ఈ నిర్ణయాన్ని బోర్డు ఆమోదించాల్సి ఉంటుందని సిఐఎల్ న్యాయవాది ఈ సందర్భంగా తెలిపారు. గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ, సిఐఎల్ వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలన్నారు .తదుపరి విచారణ ఫిబ్రవరి 20 న జరుగనున్నాది .. బొగ్గు అధికారులు గత మూడు ఏళ్లుగా అనగా ఆగస్టు 2023 నుంచి వేతన వ్యత్యాసానికి సంబంధించి చట్టపరమైన పోరాటంలో నిమగ్నమై ఉన్నారు. ఇప్పుడు, సిఐఎల్ దీనిని ఎప్పుడు అమలు చేయాలో, బకాయి లను వాయిదాలలో చెల్లించాలా లేదా ఒకేసారి



చెల్లించాలా అని నిర్ణయించు కోవాలి. కమిటీ సిఫార్సు చేసిన అప్‌గ్రేడ్‌ల వేతన వివరాలు ఇలా ఉన్నాయి .

**అధికారులది పది ఏళ్ల వేతన పెరుగుదల ఒప్పందం.....**

బొగ్గు అధికారులకు గణనీయమైన ఉపశమనం లభించింది.బొగ్గు గనుల పరిధిలో కార్మికులకు అయిదు ఏళ్ల ఒప్పందం ఉంటే ఈ అధికారుల వేతన ఒప్పందం పది ఏళ్ల పాటు అమలు అవుతున్నది . . వీరి వేతన ఒప్పందం 01-01-207 నుంచి మొదులు అయింది .అప్పటి బేసిక్ లతో ఉన్న వేతనాలను పొందుతున్నారు .ఈ ఒప్పందం 31-12-2026 నాటికి ముగుస్తుంది . దాంతో వీరు కోత్త వేతన ఒప్పందం కోసం పోరాడుతున్నారు . దాంతో బొగ్గు అధికారులకు అమలు చేయవలసిన నూతన ఒప్పందం కోసం అధికారులకు మహారత్న వేతన అప్‌గ్రేడ్‌లను కమిటీ సిఫార్సు చేసింది.

# గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలైన ఎఐటియుసి, ఐఎన్టియుసి లు కార్మికులకు చేసింది ఏమీ లేదు

**మంచిర్యాల, 10, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా లోని ఎస్ ఆర్ పి -సిఎస్పి లో తెలంగాణా బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికేఎస్) యూనియన్ ముఖ్య కార్యకర్తల, నాయకుల సమావేశంను శనివారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి , ఏరియా వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ ,సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పానుగంటి సత్తయ్య లు పాల్గొన్నారు.అలాగే అన్వేష్ రెడ్డి ,ఏరియా సెక్రటరీ బుస్స రమేష్ , గడ్డం మహిపాల్ రెడ్డి ,ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ చారీ ,జూ పిట్ సెక్రటరీ అందె రాజ్ కుమార్ , అసిస్టంట్ పిట్ సెక్రటరీ కాసరపు లక్ష్మయ్య లు కూడా పాల్గొన్నారు . ఈ సందర్భంగా మాట్లాడారు , తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్మికులకు చేసిన కార్యక్రమాలను సాధించి ఇచ్చిన హక్కులను కార్యకర్తలకు వివరించారు . మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కార్మికుల మీద ఉన్న ప్రేమతో సింగరేణిలో ఎన్నో సంక్షేమ అమలు చేయడం జరిగిందని, అవన్ని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షతన సాధించి ఇస్తే నే కార్మికులు ఇప్పుడు వాటిని అనుభవిస్తున్నారని తెలిపారు .సింగరేణి లోని గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలైన ఎఐటియుసి, ఐఎన్టియుసి లు జాతీయ సంఘాలు చెప్పుకునే ఈ రెండు సంఘాలు కార్మికులకు చేసింది ఏమీ లేదని అన్నారు . రానున్న రోజుల్లో తమ యూనియన్ని సింగరేణి వ్యాప్తంగా గెలిపించుకొని సింగరేణిని కాపాడు కుంటూ,మన హక్కులను కాపాడుకుంటూ,మరిన్ని కొత్త హక్కులను సాధించే దిశగా యూనియన్‌కు అండగా ఉండాలని కోరారు .ఈ సమవేశం లో టిబిజికేఎస్ యూనియన్ మీద అభిమానంతో 25 మంది సురేందర్ రెడ్డి సమక్షంలో యూనియన్ కండువా కప్పుకొని యూనియన్ లో చేరారు . చేరిన వారిలో గండి సమ్మయ్య, ఎండి .ఫకూర్,బి . శ్రీనివాస్, బి.నరేష్,క్. ఆశోక్,కే . నాగరాజ్,ఎ . సంపత్, శివా, త్రివేణీ, సుమలత, కిష్టయ్య, కటకం శ్రీనివాస్,రవీందర్, అమరేందర్,బి .రాజేందర్, సునీల్,భాస్కర్‌లు ఉన్నారు. ఈ చేరిక కార్యక్రమంలో నాయకులు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి తో పాటు సెంట్రల్ జాయింట్ సెక్రెటరీ సత్తయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి, ఏరియా వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ ,ఏరియా సెక్రటరీ బుస్స రమేష్, గడ్డం మహిపాల్ రెడ్డి ,ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ చారీ , పిట్ సెక్రటరీ అందె రాజ్ కుమార్, అసిస్టంట్ పిట్ సెక్రటరీ కాసరపు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలి

- సీసీటీవీ కెమెరాల పనితీరును తప్పనిసరిగా పరిశీలించాలి
- ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యం
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**మంచిర్యాల, 10, జనవరి ( ప్రజా జ్యోతి ):** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లకు చెందిన ప్రజలు పండుగలు, సెలవులు, వివాహాలు తదితర సందర్భాల్లో ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, చోరీలు మరియు ఇతర నేరాలు జరగకుండా స్వీయ రక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం ఒక ప్రకటనలో సూచించారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే ముందు తలుపులు,కిటికీలు, గేట్లు సక్రమంగా మూసి ఉన్నాయా లేదా అన్న విషయాన్ని పూర్తిగా పరిశీలించుకోవాలని తెలిపారు. అలాగే ఇళ్లలో లేదా ఇంటి పరిసర ప్రాంతాల్లో అమర్చిన సీసీటీవీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయా, రికార్డింగ్ జరుగుతోందా,నైట్ విజన్ సదుపాయం సక్రమంగా ఉందా అనే అంశాలను తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలన్నారు. సీసీటీవీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తే నేరాలకు పాల్పడే వ్యక్తుల్లో భయాన్ని కలిగించడంతో పాటు,ఏదైనా అనుకోని ఘటన జరిగినా నిందితులను గుర్తించేందుకు ఎంతో ఉపయోగపడుతాయని సీపీ తెలిపారు. ఇంటర్నెట్ సదుపాయం కలిగిన సీసీటీవీ కెమెరాలైతే మొబైల్ ఫోన్ యాప్ ద్వారా లైవ్ ఫుటేజ్ వీక్షించే విధంగా ముందుగానే సెటప్ చేసుకోవాలని, అదేవిధంగా,ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే విషయాన్ని పొరుగువారికి లేదా నమ్మకమైన వ్యక్తికి ముందుగా తెలియజేయడం, అవసరమైతే సంప్రదింపు ఫోన్ నంబర్ ఇవ్వడం భద్రతకు మరింత దోహదపడుతుందన్నారు. రాత్రి సమయాల్లో ఇంటి వెలుపల లైట్లు వెలిగేలా టైమర్ ఏర్పాటు చేసుకోవడం వల్ల ఇల్లు ఖాళీగా ఉందనే అనుమానం కలగకుండా ఉంటుందని వివరించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా కదలికలు గమనించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని,లేదా డయల్ 100 లేదా 112కు ఫోన్ చేయాలని పోలీస్ కమిషనర్ ప్రజలను కోరారు. ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యమవుతుందని, ప్రతి పౌరుడు భద్రత విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా సిపి విజ్ఞప్తి చేశారు.

# ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీకి కబడ్డీ క్రీడోత్సవాలకు ఆహ్వానం

**కేరమేరి జనవరి 10 ప్రజా జ్యోతి:** కెరమెరి మండలంలోని చిన్న సాకడ (శ్యాంరావుగూడ) గ్రామంలో ఈ నెల 12 నుంచి నిర్వహించనున్న స్వర్గీయ శ్రీ పెందోర్ జంగు పటేల్ స్మారక కబడ్డీ 26వ క్రీడోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిని గ్రామస్తులు ఆహ్వానించారు. శనివారం ఆమె నివాసంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మిని కలిసి గ్రామస్తులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ క్రీడోత్సవాల ప్రాధాన్యతను వివరించి, యువత క్రీడల వైపు మరింత ఆసక్తి చూపేలా ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావు, మాజీ ఎంపీపీ పెందోర్ మోతిరాం, సాకడ సర్పంచ్ తుంరం లచ్చు, గ్రామ పటేల్ పెందోర్ దంబీరావు, గ్రామస్తులు మడవి శంకర్, భుజంగరావు, భీంరావు తదితరులు పాల్గొన్నారు.



# లోక కళ్యాణార్థం, సనాతన ధర్మ సంక్షేమం కోసం.

మంచిర్యా పట్టణ బిజేపి ఆధ్వర్యంలో మహా శివునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు



**మంచిర్యాల, 10, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల పట్టణం లోని విశ్వనాథ ఆలయంలోని మహా శివునికి భారతీయ జనతా పార్టీ పట్టణం ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో శనివారం ప్రత్యేక పూజలు అభిషేకాలను చేశారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ల ఆదేశానుసారం నిర్వహించారు .ఈ సందర్భంగా గరిమెళ్ళ జోన్ బిజెపి అధ్యక్షులు అమ్మిరి శెట్టి రాజ్ కుమార్ మాట్లాడుతూ, లోక కళ్యాణార్థం సనాతన ధర్మ సంక్షేమం కోసం, ఈ పూజలను చేయడం జరిగిందని తెలిపారు. సోమనాథ్ స్వాభిమాన పర్వం 2026 లో భాగంగా. ఆ మహాశివుని జ్యోతిర్లింగం క్షేత్రమైన సోమనాథ్ ఆలయం పై 1026 లో అనాగరికత దండయాత్ర గజిని మహమ్మద్ చేసి ఆనాడు ఆలయానికి సంబంధించిన అనేక సంపదలను బంగారు సంపదను ఒక ఒంటె ఎంత బరువు మోస్తుందో అలాంటి 1000 ఒంటెల తో బంగారురం, వెండి, వజ్ర, వైడూర్యాల సంపదను ఎత్తుకెళ్లడం జరిగినదన్నారు. ఈ కూల్చివేత జరిగి నేటికీ వెయ్యి సంవత్సరాలు పూర్తి అవుతుందన్నారు. ఈ ఆలయాన్ని 1951 మే 11న అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ సమక్షంలో సోమనాథ్ ఆలయాన్ని భక్తుల కోసం తెరిచారని ,ఈ ఆలయం పునర్నిర్మాణం నేటితో 75 సంవత్సరాలు పూర్తి చేసుకుందని సోమనాథ్ ఆలయం ఈ వేయి సంవత్సరాల సహనాన్ని పునర్జీవాన్ని నిరంతరం నిలబడడానికి గుర్తుగా నేడు ఆ పరమ శివునికి అభిషేకాలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గరిమెళ్ళ జోన్ అధ్యక్షులు అమ్మిరి శెట్టి రాజ్ కుమార్ తో పాటు , సెంట్రల్ జోన్ అధ్యక్షులు రంగ శ్రీశైలం, జిల్లా నాయకులు శ్రీదేవి, సతీష్ రావు, జోన్ ప్రధాన కార్యదర్శులు మేరడి కొండ శ్రీనివాస్, బింగి సత్యనారాయణ, తరుణ్ సింగ్ జడ్జిత్, రాకేష్ రెయిన్వా ఆవిడకు రాజబాబు బుద్ధారపు రాజమౌళి గందెశ్రీ శ్రీనివాస్, పచ్చ వెంకటేశ్వర్లు, గుండా రాజబాబు, వేముల దుర్గా ప్రసాద్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్ మాయ, ఉపసర్పంచ్ చాపిడి పురుషోత్తం నేతృత్వంలో శుభ్రతా చర్యలు



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 10 ప్రజా జ్యోతి:** రెబ్బెన మండలం రాంపూర్ గ్రామంలో శనివారం రోజున పెద్ద స్థాయిలో డ్రైనేజ్ పరిశుభ్రత, చెత్త తొలగింపు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. గ్రామ సర్పంచ్ మాయ మరియు ఉపసర్పంచ్ చాపిడి పురుషోత్తం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామ వాసులకూ పాల్గొనే అవకాశం కల్పిస్తూ, పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామంలోని అన్ని ప్రధాన కాలువలు, గాలింపు మార్గాలు పరిశీలించి, చెత్త, మట్టి, ప్యాకేజింగ్ వ్యర్థాలను తొలగించడం జరిగింది. అధికారులు తెలిపారు, "గ్రామంలోని పారిశుధ్య పరిస్థితులు మెరుగుపరచడం మా ప్రధాన లక్ష్యం. కాలువలు, డ్రైనేజ్ పద్ధతులు పరిశుభ్రముగా ఉంటే వర్షాకాలంలో నీటి నిలిచే సమస్యలు తక్కువగా ఉంటాయి," అని పేర్కొన్నారు. సర్పంచ్ మాయ మాట్లాడుతూ, "గ్రామ అభివృద్ధి మాకు అత్యంత ముఖ్యం. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కోసం ప్రతి వసతి, ప్రతి వ్యక్తి సహకారం అవసరం. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రారంభిస్తాము" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుందని అధికారులు అన్నారు. గ్రామస్థులు కూడా ఈ విధమైన చర్యలలో భాగస్వామ్యం కావడానికి సంతోషం వ్యక్తం చేశారు.

## కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి

**మంచిర్యాల, 10, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి, చెన్నూరు నియోజకవర్గం బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే దుర్గం అశోక్ శనివారం కాణిపాకం లోని స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్నారు . మంచిర్యాల జిల్లా తో పాటు చెన్నూరు నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో, సిరి,సంపదలతో కలకాలం ఆనందంగా ఉండాలని , చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధి బాటలో ఎలాంటి ఆటంకాలు ఎదురు రాకుండా చెన్నూరు నియోజకవర్గం ప్రజలు చేసే ప్రతి పనికి విఘ్నేశ్వరుడి కృప ఉండాలని వరసిద్ధి వినాయక స్వామి ని వేడుకున్నట్లు తెలిపారు .



## శ్రీశ్రీశ్రీ ఓంరాజ్ వంగేపురి భీమయ్యక్ స్వామి జాతర గోడపత్రాల విడుదల



**ఆసిఫాబాద్, జనవరి 10 (ప్రజాజ్యోతి):** శ్రీశ్రీశ్రీ ఓంరాజ్ వంగేపురి భీమయ్యక్ స్వామి దేవస్థానం చిన్న పట్నపూర్ వారి సట్టి జాతర గోడపత్రాలను విడుదల చేసిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి. కెరమెరి మండలం చిన్న పాట్నపూర్ గ్రామం లోని శ్రీశ్రీశ్రీ ఓంరాజ్ వంగేపురి భీమయ్యక్ స్వామి దేవస్థానం చిన్న పాట్నపూర్ వారి సట్టి జాతర మహోత్సవం పోస్టర్ ఆవిష్కరణ చేశారు.తేది 11,12,13 లలో ముడురోజుల పాటు జాతర మహోత్సవం వైభవంగా జరుగుతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని,ఆలయం కమిటీ సభ్యులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆత్రం ధర్మారావు, ఆత్రం సోనేరావు, ఆత్రం మధోరావు, సీడాం భీంరావు, ఆత్రం ముత్త, ఆత్రం రాజు, మరియు గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట, కోడిపందాలపై కఠిన చర్యలు :ఎస్పీ నితికా పంత్



**ఆసిఫాబాద్, జనవరి (ప్రజా జ్యోతి):** సంక్రాంతి సందర్భంగా పేకాట, కోడిపందాలు వంటి ప్రమాదకర కార్యకలాపాలపై ఆసిఫాబాద్ జిల్లాలో కఠిన చర్యలు తీసుకోవాలంటూ జిల్లా ఎస్పీ నితికా పంత్ ప్రకటించారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా బలపరచడం, వాహనాలపై ముమ్మరం తనిఖీలు చేపట్టడం జరుగుతున్నట్లు, అంతర్రాష్ట్ర సరిహద్దు పోలీస్ స్టేషన్లకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. "పేరుకు భయంకరమైన పేకాటలు, కోడిపందాలు ప్రాణాంతక ప్రమాదాలను సృష్టించవచ్చు. ఇలాంటి కార్యకలాపాలు తక్షణమే నివారించబడతాయి. ఎవరైనా ఇలాంటి చర్యల గురించి సమాచారం ఉంటే 100 నంబర్కు తెలియజేయాలి," అని ఎస్పీ నితికా పంత్ చెప్పారు. సంక్రాంతి సీజన్లో ప్రజల భద్రత కోసం జిల్లా పోలీసులు ప్రతి ప్రాంతంలో సక్రియంగా మానిటరింగ్ కొనసాగిస్తున్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన పోలీసులు



**జైపూర్: జనవరి 10 (ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా ప్రజలు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని సీఐ నవీన్ కుమార్ ఎస్సై శ్రీధర్ సూచించారు.జైపూర్ మండలంలో వాహనదారులకు పోలీసులు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని వారు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హెల్మెట్ ధరించకపోవడం వల్ల చిన్న ప్రమాదాలే ప్రాణాంతకంగా మారుతున్నాయని తెలిపారు. హెల్మెట్ వాడటం ద్వారా తలకు గాయాలు తగ్గి ప్రాణాలను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా వేగ నియంత్రణ పాటించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, ట్రాఫిక్ నియమాలను గౌరవించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు.ప్రజల భద్రత కోసమే ఈ నిబంధనలు అమలులో ఉన్నాయని, వాటిని ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి రోడ్డు భద్రతకు సహకరించాలని సీఐ నవీన్ కుమార్, ఎస్సై శ్రీధర్ కోరారు.

## కోడిపందాల స్థావరంపై పోలీసుల దాడి

**లక్షెట్టిపేట, జనవరి 10 (ప్రజా జ్యోతి) :** మండలంలోని గుల్లకోట గ్రామ శివారులోని రహస్య ప్రదేశంలో కోడిపందాలు ఆడుతున్నారన్న సమాచారంతో ఎస్ఐ గోపతి సురేష్ సిబ్బందితో కలిసి సోదాలు నిర్వహించి పలువురిని అరెస్ట్ చేసినట్లు శనివారం సాయంత్రం ఎస్సై తెలిపారు. కోడిపందాలు ఆడుతున్న ఆరుగురు వ్యక్తులతో పాటు ఒక కోడి, రూ.900 నగదును స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారన్నారు. అరెస్ట్ చేసిన వారిలో పసుపునుటి సాయి, గుర్రాల శ్రీకాంత్,సుందిళ్ల సురేష్,కారుకూరి అనిల్,అక్కల గణేష్,ఎర్ర వేణి గణేష్ ఉన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

**వీబీజీ రామ్‌జీ చట్టాన్ని రద్దు చేయాలి**

**డీసీసీ కార్యాలయంలో డీసీసీ సుగుణ మీడియా సమావేశం**



**ఆసిఫాబాద్, జనవరి 10 (ప్రజాజ్యోతి):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని,కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వీబీజీ రామ్‌జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆసిఫాబాద్‌లోని డీసీసీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి నియోజకవర్గము ఇంచార్జ్ శ్యాం నాయక్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఇరుకుల్ల మంగతో కలిసి మాట్లాడారు..గ్రామీణ పేదలు, కూలీలు, రైతుల జీవనాధారంగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేలా కేంద్రం తీసుకొచ్చిన కొత్త చట్టాలు ప్రజావ్యతిరేకమని విమర్శించారు. ఉపాధి హామీ చట్టం ద్వారా కోట్లాది గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించబడుతుందని, అలాంటి చట్టాన్ని బలహీనపరచడం అన్యాయమని అన్నారు. వీబీజీ రామ్‌జీ చట్టం ద్వారా గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పక్కనపెట్టి కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేయాలనే ప్రయత్నం జరుగుతోందని ఆత్రం సుగుణ ఆరోపించారు. దీనిని కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. ఈ చట్టాన్ని ఉపసంహరించుకునే వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళనలు, నిరసనలు, ఉద్యమ కార్యచరణ వివరాలను వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రజావ్యతిరేక విధానాలను విరమించుకొని, మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలు మండలాల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంబరంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు





**-కోరమండల్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో**

**బోథ్, జనవరి 10, (ప్రజా జ్యోతి) :** బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామంలో శనివారం కోరమండల్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజిక కార్యకర్త చట్ల ఉమేష్ హాజరయ్యారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ తెలుగు ప్రజల సంస్కృతి సాంప్రదాయాలకు సంక్రాంతి పండుగ గొప్ప ప్రతిక అని పేర్కొన్నారు. రంగురంగుల చిత్రాలతో సంక్రాంతి ఉట్టిపడే విధంగా మహిళలు బాలికలు చిత్రాలను చిత్రీకరించిన విధానం చాలా బాగుందని తెలిపారు. ముఖ్యంగా సంవత్సరమంతా మహిళ కుటుంబాల జీవితాలలో పండగ వాతావరణం నెల కొనాలని ఆకాంక్షించారు. అలాగే అన్నదాతల కుటుంబాలు పాడిపంటలతో వర్ధిల్లాలని, సమాజం సుఖ సంతోషాలతో కలకాలం ఉండాలని పేర్కొన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. డివిజన్ కోరమండల్ మార్కెటింగ్ అధికారి, నాగరాజు, డెవలప్మెంట్ అధికారి ఎస్.కె ముస్తాఫ, గ్రామ సర్పంచ్, ఎల్మా రోహిణి రెడ్డి, వార్డు మెంబర్ ఆసాల సదాశివ్, వై. ఇంద్రారెడ్డి, పసుల చంటి, కాంగ్రెస్ యువ నాయకులు అచ్యుతానంద రెడ్డి, మహమూద్, అబ్రార్, రహీముద్దీన్, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పెంబి మండల కేంద్రంలో అంగడి బజార్ ఏర్పాటు

**సర్పంచ్ మల్లేపల్లి సత్యనారాయణ స్వామి**



**ఖానాపూర్ (పెంబి) జనవరి 10 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా పెంబి మండల కేంద్రంలో నూతనంగా అంగడి బజార్ సామూహిక కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామని సర్పంచ్ మల్లె పెల్లి సత్యనారాయణ స్వామి అన్నారు ఈ మేరకు మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో గల కాళీ స్థలాన్ని చెత్తాచెదారాన్ని చదును చేసే కార్యక్రమాన్ని శనివారం ప్రొక్లైన్ బ్లేడు ట్రాక్టర్స్ ప్రారంభించారు త్వరలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి మండల కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాలు తండాల నుంచి వచ్చే చిరు వ్యాపారులకు స్థలాలు కేటాయించి అంగడి బజారు వల్ల ప్రజలకు ఒకే చోట ప్రతి శుక్రవారం జరిగే అంగడి తో పాటు రెగ్యులర్గా కూరగాయలు విక్రయించేలా ఏర్పాట్లు చేస్తామని సర్పంచ్ మల్లేపల్లి సత్యనారాయణ స్వామి అన్నారు ఈ మేరకు గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ పాలకమండలి సభ్యులతో పాటు పార్టీలకతీతంగా నాయకులు యువజన సంఘాలు సహకరించాలని కోరారు



## మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 39 డివిజన్ చున్నంబట్టి వాడలో 10 లక్షల నిదులతో భూమి పూజ

**మంచిర్యాల, 10, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాముసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 39 డివిజన్ చున్నంబట్టి వాడ సీసీ రోడ్డు , డ్రైనేజీ ల నిర్మాణం కోసం 10 లక్షల లతో చేపట్టిన భూమి పూజ కార్యక్రమాన్ని శనివారం జరిపారు . మంచిర్యాల కమాన్ రోడ్ లో 10 లక్షలతో సీసీ రోడ్డు , అలాగే గణేష్ నగర్ లో మూడు లక్షలలతో సీసీ రోడ్డు, సూర్య నగర్ రోడ్ నెంబర్ 8 లో సిసి రోడ్, డ్రైనేజీ నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు . మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నిధులతో సీసీ రోడ్ల పనులు ప్రారంభించడం జరిగిందని 39 వార్డు ఇన్చార్జి, 17వ వార్డ్ మాజీ కౌన్సిలర్ పూదరి సునీత ప్రభాకర్ తెలిపారు . ఇక్కడి ప్రజల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి సీసీ రోడ్డు, డ్రైనేజీ ల ఏర్పాటు చేయడానికి నిధులు మంజూరం చేశరని తెలిపారు . కాలనీ వాసులందరూ కూడా రోడ్డు వేస్తున్నందుకు ఎమ్మెల్యేకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. మిగతా రోడ్లు కూడా త్వరలో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినందుకు అందరు కూడా సంతోషం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, 38, 39 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.ం

# కేంద్రం నుంచి నిధులు తెచ్చి అభివృద్ధి

**ఆసిఫాబాద్, జనవరి 10 (ప్రజాజ్యోతి):** రెబ్బెన మండల బిజెపి పార్టీ నుండి ఇటీవల స్థానిక సంస్థలలో గెలిచిన అభ్యర్థులందరూ ఉమ్మడి ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ ఇటీవల స్థానిక సంస్థల్లో గెలిచిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపి,వారందరికీ హామీ ఇస్తూ రానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో తమ సమస్యలను పార్లమెంట్ లో ప్రస్తావించి మోదీ ప్రభుత్వ హాయంలో ప్రతి గ్రామ గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. అందులో భాగంగానే గెలిచిన అభ్యర్థుల గ్రామాలలో కేంద్రం నుంచి నిధులు తెచ్చి అభివృద్ధి జరిపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు యలమంచి సునీల్ చౌదరి కుందారపు బాలకృష్ణ,బీజేవైఎమ్ కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇగురపు సంజీవ్, జిల్లా నాయకులు రాచకొండ రాజయ్య, రెబ్బెన మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి మల్లేష్, మండల నాయకులు కొట్రంగి ప్రశాంత్, మండల కోశాధికారి మండల మధుకర్, వార్డు సభ్యులు మస్కు తిరుపతి, బక్క ఆనంద్, ముదాం వెంకటేష్, ముంజం అఖిల్, గుర్లే పోశెట్టి, శ్రీనివాస్, కొట్రంగి వెంకటేష్, గుర్లే భీంరావ్, వడై సంతోష్ బీజేపీ రెబ్బెన మండల దళిత మోర్చా అధ్యక్షులు డోంగ్రీ నంద కిశోర్, మరియు బీజేపీ మండల నాయకులు పేరా వసంత్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.



## విశాలాంధ్ర 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ

**ఆసిఫాబాద్, టౌన్ జనవరి 10 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సుగుణ్ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ శనివారం విశాలాంధ్ర నూతన సంవత్సర 2026 క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంలో ఆత్రం సుగుణ మాట్లాడుతూ, సమాజంలో మార్పు తీసుకొచ్చే విలువైన కథనాలను ప్రచురించడంలో విశాలాంధ్ర పత్రిక స్ఫూర్తిదాయక పాత్ర పోషిస్తున్నదని పేర్కొన్నారు. అదనంగా, జిల్లా అభ్యున్నతికి జర్నలిస్టులు తమ వంతు బాధ్యతగా పనిచేస్తూ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర స్టాఫ్ రిపోర్టర్



ఈర్ల సతీష్‌కుమార్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు హైమద్ పాషా, రిపోర్టర్లు రమేష్, వెంకటేష్, తిరుపతి అరుణ్ పాల్గొన్నారు.

## చెడు గుణాలు వెళ్లాలంటే బాబా చూపిన ధ్యాన మార్గంలో నడవాలి

### నార్లాపూర్లో పూలాజీబాబా 12వ వార్షికోత్సవ ఆధ్యాత్మిక జ్ఞాన సత్సంగ్ ప్రవచన

**ఆసిఫాబాద్, జనవరి 10 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని నార్లాపూర్ గ్రామంలో పూలాజీబాబా 12వ వార్షికోత్సవ ఆధ్యాత్మిక జ్ఞాన సత్సంగ్ ప్రవచన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు, బాబా కుమారుడు కేశవరావు, భక్తులు బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.బాబాను స్మరించుకుని ధ్యాన సాధన చేశారు. అనంతరం భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ పరమ హంస సద్గురు పులాజి తనయుడు కేశవ్ రావు మాట్లాడుతూ.. మనలోని ఉన్న చెడు గుణాలు వెళ్లాలంటే బాబా చూపిన ధ్యాన మార్గంలో నడవాలని భక్తులకు ఆయన ఆకాంక్షించారు..బాబా అమృత వాని ఆధ్యాత్మిక రూపంలో వినిపించారని తెలిపారు.పూలాజీ బాబా జీవితం సమస్త మానవాళికి ఆదర్శమన్నారు.శ్రీశ్రీశ్రీ పరమహంస సద్గురు పూలాజీ బాబా 12వ వార్షికోత్సవ ఆధ్యాత్మిక జ్ఞాన సత్సంగ్



ప్రవచన కార్యక్రమంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.బాబా చిత్రపటం వద్ద పూజలు నిర్వహించారు. జాగారాలు, భజనలు తదితర కార్యక్రమాలను గ్రామస్థులు, భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూలాజీ బాబా ప్రవచనాలు ప్రజల్లో మార్పును తీసుకువచ్చాయని భక్తులు హర్షం వ్యక్తం చేశారు.చెడు మార్గంలో నడిచేవారు పులాజీబాబాను దర్శించుకొని మంచిగా మారిన కుటుంబాలెన్నో ఉన్నాయని స్థానికులు, భక్తులు పేర్కొన్నారు. పూలాజీ బాబా కుమారుడు కేశవ్ రావు తదితరులు పాల్గొన్నారు.




## ఆత్రం సుగుణక్కకు వావుదం సర్పంచ్ శాలువా తో సత్కారం

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 10 ప్రజా జ్యోతి:** కుంరం భీమ్ ఆసిఫాబాద్జిల్లా డీసీసీ అధ్యక్షురాలి శ్రీమతి ఆత్రం సుగుణక్క గారిని వావుదం గ్రామ సర్పంచ్ కోరెంగ జుగాదిరావు, అంకుసాపూర్ సర్పంచ్ గంగారాం, బాబాపూర్ సర్పంచ్ రాజన్న శాలువా వేసి గౌరవించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చరణ్, గ్రామ నాయకులు జాలింశా, శివప్రసాద్ తదితరులు పాల్గొని, ఆత్రం సుగుణక్క గారి గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం చేసిన కృషిని ప్రశంసించారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, "డీసీసీ అధ్యక్షురాలు జిల్లా అభివృద్ధి, సామాజిక సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ సత్కారం తగిన గుర్తింపు" అని పేర్కొన్నారు.

### జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడిన టి.కే. లక్ష్మణరావు మృతి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా టి.డబ్ల్యు.జె.ఎఫ్ వారి ఆధ్వర్యంలో ఘన నివాళులు

**కాగజ్‌నగర్ రూరల్: జనవరి 10 (ప్రజా జ్యోతి) :** సీనియర్ పాత్రికేయులు టి.కే. లక్ష్మణరావు అనారోగ్యంతో గత డిసెంబర్ 31న మృతి చెందడంపై కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా టి.డబ్ల్యు.జె.ఎఫ్ (తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో శనివారం కాగజ్‌నగర్ పట్టణంలో సంతాప సభ నిర్వహించారు. రాష్ట్ర కమిటీ సూచన మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వద్నాల వెంకన్న మాట్లాడుతూ టి.కే. లక్ష్మణరావు గత నాలుగు దశాబ్దాలుగా ప్రముఖ పత్రికల్లో సేవలందిస్తూ పత్రికా రంగ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమించడమే కాకుండా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ స్థాపనలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఆయన మృతి జర్నలిస్టు లోకానికి తీరని లోటని, ముఖ్యంగా ఆయన కుటుంబ సభ్యులకు తీవ్ర విషాదాన్ని మిగిల్చిందన్నారు. ఈ కార్యక్రమంలో టి.డబ్ల్యు.జె ఎఫ్. అధ్యక్షులు వద్నాల వెంకన్న జిల్లా ప్రధాన కార్యదర్శి వంగరి ప్రవీణ్, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఈర్ల సునీల్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తాజ్ ఖాన్, ట్రెజరర్ అన్నబోయిన రాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రదీప్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.





## ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణకు ఘన సన్మానం

**ఆసిఫాబాద్ టౌన్, జనవరి 10 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణ గారు జైత్ పూర్ బెండర గ్రామ అధ్యక్షులు మోహన్ల తిరుపతి వాడై పాండురంగ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించబడ్డారు. సన్మాన కార్యక్రమంలో జాతీయ, స్థానిక రాజకీయ నేతలు, మాజీ సర్పంచ్‌లు పెద్ద సంఖ్యలో హాజరై వైభవాన్ని చేకూర్చారు. ముఖ్యంగా జైత్ పూర్ మాజీ సర్పంచ్ గుర్నులే ఆనందరావు, బెండర సర్పంచ్ నాగశన్నారావు, బాంబర సర్పంచ్ కృష్ణజీ ముహర్లే, శ్యామ్ రావు, నీకురే సంతోష్, మందాడే హనుమంతు, ఆదే శంకర్, కోలే గిర్మాజీ, బెండరీ శ్యామ్ రావు, పోలే సదాశివ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం స్నేహపూర్వక, ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. స్థానిక నేతలు, పార్టీ కార్యకర్తలు ఆత్రం సుగుణ గారి సేవలకు, నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## 6 వార్డు పద్మనగర్ కాలనీలో ప్రజల నీటి సమస్య పరిష్కారం




**మంచిర్యాల/చెన్నూర్ , 10, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా చెన్నూర్ లోని 6 వార్డు పద్మనగర్ కాలనీలో మంత్రి వివేక్ వెంకటస్వామి , పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ ,డిసిసి అధ్యక్షులు పన్నీటి రఘునాథ్ రెడ్డి ల ఆదేశాలతో ప్రజల నీటి సమస్య శనివారం పరిష్కారం అయింది. ఈ సందర్భంగా చిరకాల వాంఛ నెరవేర్చిననదుకు కాలనీవాసులు వారికి కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమానికి చెన్నూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు టౌన్ ప్రెసిడెంట్ చెన్న సూర్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాతర్ల నాగరాజు,వెంగళ ఉదయ్, చెన్నూరు శ్రీధర్, చెన్నూరి రాజేష్, దాసరి కమలాకర్ ,చింతల లక్ష్మణ్, గుండేటి మధుకర్, సలీం, కాంగ్రెస్ నాయకులు పద్మనగర్ వాసులు హాజరు అయ్యారు.

### నేడు నస్పూర్ ప్రెస్ క్లబ్లో జిల్లా మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం క్యాలెండర్ 2026 ఆవిష్కరణ

**మంచిర్యాల, 10, జనవరి ( ప్రజా జ్యోతి):** నేడు ఆదివారం మంచిర్యాల జిల్లా నస్పూర్ కాలనీ ప్రెస్ క్లబ్లో ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మున్నూరు కాపు సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా, మున్సిపల్ కార్పొరేషన్, నస్పూర్ కోల్బెల్ట్ జిల్లా స్థాయి సర్వసభ్య ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని మున్నూరు కాపు సంఘం జిల్లా అధికార ప్రతినిధి బొస్సరి రాజేశం, యూత్ జిల్లా అధ్యక్షుడు శ్రీపతి సురేష్ లు ఒక ప్రకటనలో తెలిపారు. మున్నూరు కాపు సంఘం- 2026 క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం, జిల్లా అధ్యక్షుడు నల్ల శంకర్, నస్పూర్ మాజీ వైస్ చైర్మెన్ తోట శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పల్లె భూమేష్ లు ముఖ్యఅతిదులుగా హాజరవుతారన్నారు.

# ఉద్యోగా ల పేరిట భారీ మోసం





**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 10, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ శని వారం అబశ్రీశ్రీ స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ ముఠా గుట్టు రట్టు వివరా లు ఇలా ఉన్నాయి. జట్టబో యిన మధు కిరణ్ (45) వ/కు మారస్వామి, వృత్తి: బిజినెస్/సీఈవో ఆఫ్ అనంత ఈ సొల్యూషన్, విద్యాథన్ ఆర్గనైజే షన్ సభ్యుడు, నివాసం గీరమాజిపేట వరంగల్ ప్రస్తుతం మేడిపల్లి హైదరాబాద్, మాదాసి సుధాకర్ (48) వ/ వెంక టయ్య, వృత్తి: వ్యాపారం, నివాసం: వెంకటాపూరి గ్రామం, జఫెర్ గాడ్ మండలం హను మకొండ జిల్లా ప్రస్తుతం బోడు ప్పల్, హైదరాబాద్, నమ్మని సతీష్ (42) వ/ మల్లేశం, వృ త్తి: వ్యాపారం, నివాసం కళ్యా ణ్ నగర్ గోదావరిఖని లను పోలీసులు అరెస్టు చేశా రు. సుజాత ఠాకూర్, హైదరాబాద్, లావణ్య, ఆల్వాల్, హైదరాబా ద్ లు పరారీలో ఉన్నారు. అదిలాబాద్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉద్యోగాల పే రుతో నిరుద్యోగ యువతను మోసం చేసిన భారీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసు లో ప్రధాన నిందితుడు జెట్టబోయిన మధు కిరణ్ (45) తం డ్రి కుమారస్వామి, వృత్తి: బిజి నెస్ సిఈఓ -- అనంత ఈ సొల్యూషన్, నివాసం: గీరమా జిపేట, వరంగల్ (ప్రస్తుతం మేఅబశ్రీశ్రీ డిపల్లి, హైదరాబాద్) ను పోలీ సులు అదుపులోకి తీసుకున్నారు.నిందితుడు 2013లో "అనంత ఈ సొల్యూషను పేరిట కంపెనీని స్థాపించి, ఔ ట్సోర్సింగ్ ద్వారా ఉద్యోగాలు ఇస్తామని చెప్పేవాడని, అనం తరం 2023లో సుజాత ఠాకూ ర్, నామిని సతీష్, లావణ్య ల తో కలిసి "విద్యాధాన్ ఆర్గనైజ ర్సు అనే సొసైటీని రిజిస్టర్ చే సి, కేంద్ర ప్రభుత్వ విద్యాంజలి 2.0 పథకం డబ్బులు దుర్విని యోగం చేయాలని, కేంద్ర ప్రభు త్వం ద్వారా వచ్చే సి ఎస్ ఆర్ నిధులను కాజేయాలనే దురు ద్దేశంతో, ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని అబద్ధాలు చె ప్పి నిరుద్యోగులకు నమ్మబలికి, నకిలీ ఉద్యోగాలను వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలలో వచ్చేలా చేసినట్లు విచా రణలో తేలింది.అదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్, మంచి ర్యాల, ఉమ్మడి వరంగల్, ఖమ్మం తదితర జిల్లాల్లో ఏజెంట్ల ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో ఔట్ సో ర్సింగ్ ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక్కొక్కరి వద్ద రూ 1,00, 000/- నుండి రూ.2,50,000/- వరకు వసూలు చేసి, నకిలీ అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇ చ్చారు. మొత్తం వందల సంఖ్యలో నిరుద్యోగులను మోసం చేసినట్లు నిందితుడు తెలియజేశాడు. ఈ ముఠా రాష్ట్ర వ్యా ప్తంగా 240 దాదాపు మంది అ భ్యర్థులను మోసం చేయడం జరిగిందని తెలిపారు. వివిధ పాఠశాలలు, కళాశాలలో నకి లీ అపాయింట్మెంట్ ఆర్డర్లతో ఉద్యోగాలు కల్పించి వారికి మూడు నెలలు వేతనం అందించిన తర్వాత వేతనం అంద కపోయేసరికి బాధితులు వివిఅబశ్రీశ్రీ ధ పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదు చేయగా వీరికి సహకరించిన ఏ జెంట్లుగా ఉన్నటువంటి రాహు ల్, కోవా విటల్ (బోథ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్) వరలక్ష్మి లపై ఇదివరకే పలు స్టేషన్లలో కేసులు నమోదు చేసి, అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.నిందితులను తదుపరి పోలీస్ కస్టడీలోకి తీసుకొని ఇంకా ఎవరి పాత్ర ఉన్నదనే అంశంపై విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఉద్యోగాల పేరుతో మోసం చేసే ముఠా సభ్యుల ను, డబ్బులు అడిగే ముఠా ల ను నమ్మవద్దని, అప్రమత్తతో వ్యవహరించాలని, డబ్బులతో ప్రభుత్వ ఉద్యోగాలు రావని కష్టపడి పరీక్షల ద్వారా ఉద్యోగాలను సాధించాలి తెలిపారు. నిరుద్యోగులను మోసం చేసే వారిపై, నకిలీ ఉద్యోగాల పేరు తో మోసం చేసే వారిపై జిల్లా పోలీసు యంత్రాంగం కఠిన మై న చర్యలతో వ్యవహరిస్తుందని తెలిపారు.నిందితులను పట్టు కోవడంలో కృషిచేసిన వన్ టౌ న్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమా ర్, ఐటీ కోర్ ఆర్ఎస్ఐ బి గోపి కృష్ణ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్, ఎస్సైలు గోపికృష్ణ, నాగనాథ్, అశోక్ సిబ్బంది త్రిశూల్ తదితరులు పాల్గొ న్నారు.

# బూత్ నిర్మాణ అభియాన్ రాష్ట్ర కార్యశాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నిర్మల్, జనవరి 10 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ అధ్యక్షతన నిర్వహించిన బూత్ నిర్మాణ అభియాన్, రాష్ట్ర కార్యశాలలో బీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. పార్టీ యొక్క భవిష్యత్ విజయాలకు బూత్ స్థాయి పటిష్టతే పునాది అన్న దృఢ విశ్వాసంతో, ప్రతి బూత్‌ను చైతన్యవంతమైన కార్యాచరణ కేంద్రంగా మార్చే లక్ష్యంతో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, బూత్ స్థాయి నుంచే పార్టీని మరింత బలోపేతం చేస్తూ పూర్తి స్థాయిలో సంసిద్ధంగా ఉండాలని, ప్రతి బూత్‌ను కార్యకర్తల ఆధారంగా బలమైన, క్రమబద్ధమైన యూనిట్‌గా తీర్చిదిద్దుతూ, ప్రజలతో నిరంతరంగా మమేకమై, పార్టీ విధానాలు, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు బీజేఎల్పి నేత మహేశ్వర్ రెడ్డి సూచించారు.ప్రజలతో నిత్య సంబంధం, ప్రతి ఇంటికి పార్టీ విధానాలు చేరేలా వ్యవస్థీకృత పని విధానం, బూత్



స్థాయిలో బాధ్యతాయుత నాయకత్వం ఎలా నిర్మించాలనే అంశాలపై దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు యాతాళం చిన్నారెడ్డి, నల్లా రవీందర్ రెడ్డి, కరిపె విలాష్,జిల్లా కన్వీనర్ నల్లా రమేష్, కో. కన్వీనర్ మాదిరే శ్రీనివాస్, మమత, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.



# ఆదివారం కడ్తాల్ గ్రామంలో రక్తదాన శిబిరం

**సోన్, జనవరి 10(ప్రజా జ్యోతి ):** సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో స్వామి వివేకానంద163 వ జయంతి సందర్భంగా కడ్తాల్ గ్రామంలోని తల సేమియా వ్యాధిగ్రస్తుల కోసం ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ గుర్రం రాము ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయ సమీపంలో ఉదయం 9:00 గంటల నుంచి శిబిరం ప్రారంభమవుతున్నట్లు తెలిపారు. తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తం అవసరం ఉన్నందున గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో రక్తదానం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్స్ తదితరులు ఉన్నారు.

# బీజేపీ గూటికి కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ చేరికల పర్వం**



**నిర్మల్, జనవరి 10 (ప్రజాజ్యోతి):** నిర్మల్ పట్టణ వెంకటాద్రిపేట్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుముల శ్రవణ్ ఆ పార్టీకి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. నిర్మల్ పట్టణంలో కాషాయ జెండా ఎగరేసే విధంగా ప్రతీ ఒక్కరు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, జిల్లా బీజేవైఎం అధ్యక్షులు ఒడిసెల అర్జున్, పట్టణ బీజేపీ నాయకులు కూన శివకుమార్ తో పాటు పట్టణ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హస్తానకి బాయ్ బాయ్ పువ్వుకి జై జై

**మున్సిపల్ ఎన్నికల వేళ పార్టీ మారతున్న నాయకులు, వార్డు మెంబెర్స్**

**నిర్మల్, జనవరి 10 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు రెడ్డి, వార్డు మెంబర్ లు గంగాధర్, సత్యనారాయణ లు ఆ పార్టీకి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు . ఈ కార్యక్రమంలో మండల నాయకులు చంద్రప్రకాష్ గౌడ్, మహేష్ రెడ్డి, సారంగాపూర్ ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, కొట్ల ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, రాజరెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు



# మేడమ్ పల్లి గ్రామ రైతుల ఆదర్శం

**5 లక్షల సొంత ఖర్చులతో పంట పొలాలకు రోడ్డు నిర్మాణం**



**ఖానాపూర్ జనవరి 10 (ప్రజా జ్యోతి ):** ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూసి మోసపోకుమా అన్న చందముగా ఇటు ప్రభుత్వ అధికారులను గాని అటు వివిధ పార్టీలకు చెందిన నాయకులను ప్రజాప్రతినిధులను గాని ఆశించకుండా ఎదురు చూడకుండా స్వతగా 5లక్షల రూపాయలు రైతులంతా ఏకమై విరాళాలు చేసుకొని తమ సొంత పంట పొలాలకు రోడ్డు వేసుకొని ఆ గ్రామ రైతులు ఆదర్శంగా నిలిచారు నిర్మల్ జిల్లా జిల్లా ఖానాపూర్ మండలంలోని గిరిజన గ్రామమైన మేడం పెల్లిలో రైతులందరు ఒక్కటై స్వచ్ఛందంగా రోడ్డు నిర్మాణం చేసుకున్నారు. రైతులంతా ఏకమై తలో చెయ్యి వేసి శ్రమదానం చేశారు. దాదాపు రూ. 5 లక్షలు స్వంత డబ్బులు ఖర్చు చేసుకొని రోడ్డు ను వేసుకున్నారు. ఖానాపూర్ మండలంలోని సుర్జాపూర్, మేడంపల్లి గ్రామలకు చెందిన రైతులు అందరు కలిసి తోడునీడగా ఏకమై తోటి రైతాంగానికి ఆదర్శంగా నిలిచారు పొలంలోకి వెళ్ళడానికి మట్టి రోడ్డు వేసుకున్నారు. ఖానాపూర్ కడం మండలాల జీవన ఆధారమైన సదర్మాట్ ఆయకట్టు క్రింద సుర్జాపూర్, మేడపల్లి కి చెందిన పంట పొలాలు ఉన్నాయి అయితే ఎలాంటి అవసరాలు ఉన్న చెత్తాచెదారం గట్లు తో కేవలం కాలినడకన వెళ్లే పరిస్థితిని నేడు నేరుగా ట్రాక్టర్ వెళ్లే స్థాయి వరకు రోడ్డును వెడల్పుగా అత్యంత కష్టపడి శ్రమదానం చేసుకొని ఏర్పాటు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఆ ప్రాంత రైతులు బూసి నారాయణ, భూక్యా గోవింద్, గుగ్లావత్ రాజేందర్, కందుకూరి వెంకటి తో సహా 15మంది రైతులు ఏకమై రూ. 5 లక్షల రూపాయలు ఖర్చు చేసి మేడంపల్లి గ్రామ సమీపంలో ని మామిడితోట ఏరియాలో సదర్మాట్ కాలువదిశగా గోదావరి ప్రాంతానికి రెండు కిలోమీటర్ల దూరం మట్టి రోడ్డు వేసుకున్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం రైతాంగానికి శాశ్వత రోడ్డు నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు

# ట్రాఫిక్ నిబంధనలపై వినూత్న అవగాహన

**నిబంధనలు పాటించిన వారికి వినూత్న రీతిలో అభినందన లు**



**ఆదిలాబాద్ బ్యూరో,జనవరి 10, (ప్రజా జ్యోతి):** రోడ్డు భద్రత కు ముందస్తు చర్యలపై వినూత్న రీతిలో ప్రజలకు వాహనదారులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనదారులకు శనివారం ఆదిలాబాద్ పట్టణంలో వినూ త్న రీతిలో అభినందనలు ల భించాయి. జాతీయ రోడ్డు భద్ర తా మాసోత్సవాల సందర్భం గా స్థానిక కలెక్టర్ చౌక్ వద్ద ర వాణా, ట్రాఫిక్ పోలీస్ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహా న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరిం చిన ద్విచక్ర వాహనదారులు, సీట్ బెల్ట్ పెట్టుకున్న కార్ల డ్రైవ ర్లను గుర్తించి, పాఠశాల విద్యా ర్థుల చేతుల మీదుగా వారికి పూలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కు మార్ మాట్లాడుతూ, వాహన దారులు తమ ప్రాణ రక్షణ కోస మే నిబంధనలు పాటించాలని, హెల్మెట్, సీటు బెల్టు ధరించే అ లవాటును నిరంతరం కొనసా గించాలని కోరారు. చిన్నారుల చేతుల మీదుగా పూలు అందు కోవడం పట్ల వాహనదారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల్లో మార్పు కోసం రవాణా, పోలీస్ శాఖలు చేపట్టిన ఈ ప్ర యత్నాన్ని పలువురు ప్రశంసిం చారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం వీ ఐ లు హరేంద్ర కుమార్, టి. రంజిత్ కుమార్, ట్రాఫిక్ ఎస్ ఐ దేవేందర్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**బోథ్, జనవరి 10 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని ధన్నూర్ బి గ్రామానికి చెందిన రత్నపురం నారాయణ అనే ఉపాధ్యాయుడు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. దీంతో విషయం తెలుసుకున్న పి ఆర్ టి యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శనివారం లక్ష రూపాయల చెక్ ను మృతి చెందిన ఉపాధ్యాయుని కుటుంబానికి అందజేసినట్లుగా బోథ్ పి ఆర్ టి యు శాఖ తెలిపారు. ముఖ్యంగా ఆ సంఘంలో సభ్యత్వమున్న ప్రతి సభ్యునికి తక్షణ సాయంగా ఆర్థిక తోడ్పాటు ఎల్లవేళలా అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కృష్ణ కుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ స్వామి , గౌరవ అధ్యక్షులు గోవర్ధన్ ,బోథ్ మండల బాధ్యులు ఆర్టీవీ ప్రసాద్, సంగు స్వామి, రాజు చోపడే, బాల్ చెందర్,రావుల శంకర్, శ్రీనివాస్ గౌడ్, గంగాధర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు రామేశ్వర్ రెడ్డి , కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుల చంటి , మాజీ సర్పంచ్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## మస్కాపూర్ భాగ్యనగర్ సంక్షేమ సంఘ అధ్యక్షులుగా ఎడ్ల శ్రావణ్

**ఖానాపూర్ జనవరి 10 (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామ భాగ్యనగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎడ్ల శ్రావణ్, కోశాధికారిగా పుప్పాల సన్ని,ఉపాధ్యక్షులుగా ఒడ్నాల భీమన్న, ప్రధాన కార్యదర్శి , కార్యదర్శి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగతా పూర్తిస్థాయి కార్యవర్గాన్ని తరల ఏర్పాటు చేస్తామని అధ్యక్షులు తెలిపారు

## డ్రాయింగ్,టైలరింగ్ పరీక్షకు 76 శాతం మంది హాజరు

**నిర్మల్, జనవరి 10 (ప్రజాజ్యోతి):** నిర్మల్ పట్టణంలోని మూడు పరీక్ష కేంద్రాలలో జరుగుతున్న డ్రాయింగ్ టైలరింగ్ సాంకేతిక పరీక్షకు మొదటి రోజున 76 శాతం మంది హాజరైనట్లు నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న తెలిపారు. నాలుగు విభాగాలలో మొత్తం 525 మంది విద్యార్థులకు గాను ఉదయం 399 మంది పగలు 396 మంది విద్యార్థులు హాజరైనట్లు వెల్లడించారు. ఉదయం జరిగిన డ్రాయింగ్ హయ్యర్ లో 130 మంది గాను 116 మంది, లోయర్ డ్రాయింగ్ లో 286 మంది గాను 216 మంది ,టైలరింగ్ హయ్యర్ లో 39 మందికి గాను 36 మంది, టైలరింగ్ లోయర్ లో 70 మంది గాను 31 మంది హాజరైనట్లు పేర్కొన్నారు .అలాగే సాయంత్రం జరిగిన పరీక్షకు 75.5 శాతం మంది హాజరైనట్లు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాలలో సిట్టింగ్ స్క్వాడ్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు .ప్రతి పరీక్ష కేంద్రంలో మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు.

# తాంసి బస్టాండ్ వద్ద అండర్ బ్రిడ్జ్ కారణంగా పట్టణంలో ట్రాఫిక్ డైవర్షన్

- 11 వ తారీకు రాత్రి నుండి ట్రాఫిక్ డైవర్షన్ అమలు
- టూ వీలర్స్, త్రీ వీలర్స్, ఫోర్ వీలర్స్ మహాలక్ష్మి వాడ మీదు గా నెహ్రూ చౌక్, మార్కెట్ యా ర్డ్ చేరుకోవాలి
- భారీ వాహనాలు బస్సులు, లా రీలు, ట్రక్కులు స్థానిక కలె క్టర్ చౌరస్తా, ఆర్టీవో ఆఫీస్, జైలు మీదుగా తాంసీ ప్రధాన రోడ్డు కు చేరుకోవాలి
- ఆరు నెలలపాటు ట్రాఫిక్ డైవర్ష న్ కొనసాగుతుంది
- ట్రాఫిక్ సిఐ బి ప్రణయ్ కుమార్



**ఆదిలాబాద్ టౌన్, జనవరి 10, (ప్రజా జ్యోతి):** పట్టణంలోని తాంసి బస్టాండ్ వద్ద గల రైల్వే అండర్ బ్రిడ్జి ప నులు ప్రారంభమవుతున్న సం దర్భంగా పట్టణం లోని మహా లక్ష్మి వాడ, నెహ్రూ చౌక్ ప్రజలు అండర్ బ్రిడ్జి నిర్మాణం కొనసా గుతున్న వేళ ట్రాఫిక్ డైవర్షన్ను పాటించాలని ట్రాఫిక్ ఇన్స్పెక్ట ర్ బి ప్రణయ్ కుమార్ తెలిపా రు. ఈ నెల 11వ తారీకు అర్ధ రాత్రి నుండి ట్రాఫిక్ డైవర్షన్ అ మలులో ఉంటుందని, ఆరు నె లల పాటు ఈ నిర్మాణం కొనఅబశ్రీశ్రీ సాగుతుండగా ఆంక్షలు అమ ల్లో ఉంటాయని తెలిపారు. భారీ వాహనాలు అనగా బస్సు లు, లారీలు, ట్రక్కులు స్థానిక కలెక్టర్ చౌరస్తా, ఆర్టీవో కార్యా లయం, జైలు రోడ్డు మీదుగా తాంసి ప్రధాన రహదారికి చేరు కోవాలని, అదేవిధంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు కార్లు మ హాలక్ష్మి వాడ లో గల అండర్ బ్రిడ్జి నుండి అటువైపు దారికి చేరుకోవాలని సూచించారు. అదేవిధంగా తాంసి రహదారి నుండి పట్టణానికి చేరుకునే వాహనాలకు ఇదే నిబంధనలు వర్తిస్తాయని తెలిపారు. ప్రజ లందరూ పోలీసులు సూచించి న డైవర్షన్ ను కచ్చితంగా పా టించాలని,రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి సహకరించాలని తెలిపారు.

# ప్రగతి పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ ఆకట్టుకున్న వంటకాల ప్రదర్శన

**ఇచ్చోడ, జనవరి 10,( ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లోని స్థానిక ప్రగతి పాఠశాలలో శనివారం ఫుడ్ ఫె స్టివల్ నిర్వహించారు. ఇందు లో వంటకాల ప్రదర్శన ఆకట్టు కుంది. ప్రతియేటా విభిన్న కా ర్యక్రమాలతో విద్యార్థుల్లోని సృ జనాత్మకతను వెలికి తీయడం లో భాగంగా ఈ సంవత్సరం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఇందులో చిన్నారులు నోరూరిం చే రుచులతో వంటలు చేశారు. తల్లిదండ్రుల సహకారంతో చేసి న ఈ వంటకాలను దాదాపు వంద రకాల పిండివంటలు స్కూల్‌లో ప్రదర్శించగా టీచర్లు వారిని అభినందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆ హారపు అలవాట్లు, ఆరోగ్య సూత్రాలను తెలియజేసేందుకు ఈ ఫెస్ట్ దోహదపడిందని స్కూ ల్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ తెలిపా రు. ముఖ్య అతిధిగా ఇచ్చోడ మేజర్ గ్రామపంచాయతీ స ర్పంచ్ జెలై జకు, ఉపసర్పంచ్ లోక శిరీష్ రెడ్డి,మాజీ ఎంపిపి నిమ్మల ప్రితం రెడ్డి, మాజీ ఎం పిటిసి నిమ్మల శివారెడ్డి హాజరుయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యానికి హాని కలిగించే పదార్థాల ప ట్ల పిల్లలకు ఈ అవగాహనా కా ర్యక్రమం తోడ్పడుతుందని అన్నారు. చదువు, విలువల



తో పాటు ప్రతియేటా ఏదొక శా స్త్రీయ దృక్పథంతో కూడిన కా ర్యక్రమాన్ని నిర్వహిస్తూ విద్యా ర్థులను చైతన్యం చేసేందుకు కృషి చేస్తున్నారాని, వాటికి టీ చర్లు, సిబ్బంది సహకారం కూ డా ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరఅబశ్రీశ్రీ స్పాండెంట్ సురకంటి వనమా ల- వెంకట్ రెడ్డి,పాఠశాల ప్రిన్సి పాల్ కాసారం ప్రవీణ్, వైస్ ప్రి న్సిపాల్ ఏనుగు మంజుల, ని జాముద్దీన్, రాధ, కావేరి, ఆస న, సునీత, నందిని, కావేరి, లా స్య, రమ్య,గంగోత్రి, అక్షయా, సృజన, లక్ష్మీ, సంజన, సవిత, రచన, స్వాతి,రాజు, పాఠశాల పి ఈ టి అల్లం సాయికిరణ్ రె డ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ వేళాయే

**నిర్మల్, జనవరి 10 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలో సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని చాలా మంది ప్రజలు తమ స్వగ్రామాలకు ప్రయాణాలు చేస్తుంటారని, ఈ అవకాశాన్ని దొంగలు ఆసరాగా చేసుకునే ప్రమాదం ఉందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ప్రజలకు సూచించారు. ఊర్లకు వెళ్లే వారు తప్పనిసరిగా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఊరికి వెళ్లే ముందు ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా తమ వెంట తీసుకెళ్లడం లేదా బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు. చోరీల నియంత్రణకు పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపట్టిందని, రాత్రి వేళల్లో గస్తీని మరింత ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో జిల్లా ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. దొంగతనాల నివారణకు జిల్లా పోలీస్ శాఖ పలు సూచనలు చేశారు. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం బయటకు కనిపించకుండా పరదా లేదా కవరుతో కప్పి ఉంచాలి. మెయిన్ డోర్‌ను లోపల నుంచి లాక్ చేసి, పక్క డోర్లకు తాళం వేయడం మంచిది. ఊరు వెళ్లేముందు బంగారు, వెండి, నగదు వంటి విలువైన వస్తువులను బీరువాలో ఉంచకూడదు. బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలి. విలువైన వస్తువులు, వ్యక్తిగత ఆర్థిక సమాచారం ఇతరులతో పంచుకోవద్దు. బీరువా తాళాలను ఇంట్లో కప్‌బోర్డులు లేదా



సులభంగా దొరికే ప్రదేశాల్లో ఉంచకూడదు. ఊరికి వెళ్లే ముందు ఇంటి పక్కనవారికి మరియు సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. అలా చేస్తే గస్తీ సమయంలో ఇంటిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. రాత్రి సమయంలో ఇంట్లోని ఏదైనా ఒక గదిలో లైట్ వెలుగుతూనే ఉండేలా ఏర్పాటు చేసుకోవాలి. అనుమానాస్పదంగా గానీ, కొత్త వ్యక్తి ఇంటి చుట్టూ తిరుగుతూ కనిపిస్తే వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి. మొబైల్‌కు నోటిఫికేషన్ వచ్చే విధంగా సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. ఇంటి బయట నాలుగు దిక్కులూ కవర్ అయ్యేలా కెమెరాలు ఏర్పాటు చేయడం మంచిది. చుట్టుపక్కల వారిని ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పి వెళ్లాలి. ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలి. ఇంట్లో మహిళలు లేదా వృద్ధులు ఉన్నప్పుడు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే నమ్మవద్దని వారికి ముందుగా అవగాహన కల్పించాలి.





# సంక్రాంతి పండగ సందడి మొదలాయే

**సకినాలు, అప్పాలు, పిండివంటలలో నిమగ్నమైన మహిళలు**

**చిన్నారి సైతం పిండి వంటలలో తల్లికి సహాయత**

**కోతుల బెడదతో ఇంట్లోనే చేస్తున్న వైనం**

**నిర్మల్, జనవరి 10 (ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా కేంద్రంలో సంక్రాంతి పండుగ సందడి మొదలైంది. మహిళలు ఆయా పిండి వంటల పనులలో నిమగ్నమైనారు. తల్లికి సహాయతగా చిన్నారి సైతం పాల్గొనడం విశేషం. సంక్రాంతి పండగ అంటేనే పతంగులు చకినాలు అప్పాలు మురుకులు పిండివంటలతో మహిళలు వారి యొక్క పనులలో నిమగ్నమైపోతారు. నోములు వారి కీడు తొలగిపోయి మంచి జరుగుటకు ముత్తైదులకు నోములు ఇచ్చుకుంటారు

# నేడు పాత ఎల్లాపూర్ లో ఉచిత మెగా మెడికల్ క్యాంప్, పాల్గొననున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**ఖానాపూర్ జనవరి 10 (ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ మండలం లోని పాత ఎల్లాపూర్ గ్రామపంచాయతీ లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పరావస్తు క్రియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మేఘ మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డిఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమానికి ఖానాపూర్ శాసనసభ్యులు జిల్లా పార్టీ అధ్యక్షులు ఆదివాసి పోరు బిడ్డ బొజ్జు పటేల్ హాజరుకానున్నట్లు తెలిపారు పాత ఎల్లాపూర్ గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వైద్య పరీక్షలు ఉచితంగా చేసుకోవాలన్నారు ప్రతి వ్యాధికి సంబంధించిన డాక్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహిస్తూ పలు ఆరోగ్య సూచనలు సలహాలు అందజేస్తారని అన్నారు భవిష్యత్తులో శస్త్ర చికిత్సలకు సైతం సహాయ సహకారాలు అందించి ప్రజలు ఆరోగ్య వంతులుగా ఉండాలన్నదే దెయంగా పనిచేస్తామని సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి అన్నారు

# కాంగ్రెస్ పార్టీ విడి బీజేపీ పార్టీలో చేరిక



**సారంగాపూర్, జనవరి 10,ప్రజా జ్యోతి :** మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓలత్రి రాజు రెడ్డి, వార్డు మెంబర్ సుంకరి గంగాధర్,ఆ పార్టీకి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చంద్రప్రకాష్ గౌడ్, మహేష్ రెడ్డి,ఉప సర్పంచ్ అయిరా కృష్ణారెడ్డి, కౌట్ల ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి,నవీన్, నారాయణ,రాజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కన్నా పూర్ లో ఇందిరమ్మ ఇళ్ల కు భూమి పూజ

**సిరికొండ, జనవరి 10,( ప్రజా జ్యోతి):** సిరికొండ మండలంలోని కన్నా పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇ ళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. శనివారం స్థానిక సి డాం బాలాదేవి, ఉప సర్పంచ్ భస్తీ ధశ్రు లు భూమి పూజ చే సి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు ఆనంద్ రావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# విధుల్లో చేరేందుకు వచ్చిన సస్పెండ్ హెడ్మాస్టర్






**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి, 10 (ప్రజా జ్యోతి):** విద్యార్థుల పొట్టగొట్టి పిల్లలకు చెందాల్సిన సరుకులను బయ ట మార్కెట్ కు తరలించిన ఓ పాఠశాల వార్డన్ ను,ప్రిన్సిపాల్ ను ఉన్నతాధికారులు ఇటీవల సస్పెండ్ చేశారు. పిల్లలకు సక్ర మంగా పౌష్టికాహారం అందించ కుండా,మెనూ ప్రకారంభోజనం అందించకుండా మిగిలిం చుకొ ని బయట మార్కెట్ కు తరలి స్తుండగా రెడ్ అండ్ గా గ్రామ స్తులు పట్టుకున్నారు. అయితే దీనిపై విచారణ జరిపిన అధికారులు ఇచ్చోడ మండలం లో ని మేడిగూడ ఆశ్రమ పాఠశా ల హెడ్మాస్టర్ స్వర్ణలత, వార్డెన్ శాంతాబాయిలను విధుల నుం చి తప్పిస్తూ గిరి జనాభి వృద్ధి సంస్థ (ఐటిడిఏ)అధికారులు స స్పెండ్ చేశారు. ఈ మెరకు ఆ పాఠశాలప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత తిరిగి ఎట్టకేలకు ఉన్నతాధి కారుల వద్ద తన కు న్న పలుకుబడి ని ఉపయోగిం చి పైరవీలు చేసి మళ్లీ కనీసం వారం రోజులు గడవక ముందే అదే పాఠశాలకు వీధుల్లో చే రేందుకు ఉన్నతాధికారుల నుం డి ఉత్తర్వులు తీసుకుని ఆ పరశాలకు చేరుకున్నారు. ఈ వి షయం తెలుసుకున్న ఆ గ్రామా నికి చెందిన పలువురు యువ కులు ఆ హెడ్మాస్టర్ ను అడ్డుకు ని, ఈ పాఠశాల కు వద్దని వెన క్కి పోవాల్సిందే అంటూ పట్టు బట్టి పాఠశాలలోనికి వెళ్ళని వ్వకుండా గేటుకు తాళం వేశా రు. అక్కడి నుంచి వెనక్కి పంపించారు. ఆమె ఎంతప్రాదేయ పడినప్పటికీ పాఠశాలలోనికి వెళ్ళ నివ్వలేదు. ఆమె ఇక్కడ విధులు నిర్వహించేందుకు వీ లులేదని అడ్డుకున్నారు. అవి నీతి ఉపాధ్యాయులు ఈ పా ఠ శాలకు వద్దని పట్టుబట్టారు. హెచ్ఎం గ్రామస్తులు మధ్య కొద్దిసేపు వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు వెంట నే ఘటన స్థలానికి చేరుకొని ఇరువురిని శాంతింప చేశారు. దీంతో ఆ హెచ్ ఎం స్వర్ణలత గత్యంతరం లేక ఇచ్చోడలోని ఏటీడీఓ కార్యాలయానికి వెళ్లి అక్కడ తన జైనింగ్ ఉత్తర్వు లు అందజేశారు. ఈ సంద ర్భంగా గ్రామస్తులు మాట్లాడు తూ పిల్లల పొట్ట గొట్టి సరుకు లను బయట మార్కెట్ కు తరఅబశ్రీశ్రీ లిస్తున్న హెచ్ ఎం ను తాము సరుకులతో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నప్పటికీ తిరిగి ఆమె కు అక్కడే ఉద్యోగ బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు ఇవ్వ డం ఎంతవరకు సమంజసమ ని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ హెచ్ఎం తమకు ఏమాత్రం వద్దని ఆమెను విధుల నుంచి తొలగించాల్సిందేనని డిమాండ్ చేశారు. ఆమెను మళ్ళీ వీధుల్లోకి చేర్చు కొని ఎ క్కడికైనా బదిలీ చేసినా కూడా అక్కడ మళ్ళీ ఇవేఅరాచకాలు చేయగలరని వారు కరాకం డి గా పేర్కొన్నారు. ఉన్నతాధి కా రులు ఇటు వంటి అవినీతి ఉపాధ్యాయులకు, అక్రమార్కు లకు అండగా నిలవడం శోచనీయమని అన్నారు. అవినీతి, అక్రమాలకి పాల్పడుతున్న వారిని శిక్షించాల్సిన ఉన్నతా ధికారులు రక్షించడం విడ్డూరంగా ఉందని అంటే వారికి కూడా వీరి అవినీతి అక్రమాలలో భాగస్వామ్యం ఉందనే భావన కలుగుతుందని వారు ఆరోపించారు. తిరిగి వీధుల్లో చే రెందుకు ఉత్తర్వులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమ ని వారు మండిపడ్డారు. మేడిగూడ ఆశ్రమ పాఠశాలకు చెం దిన హెచ్ ఎం స్వర్ణలతకు ఎట్టి పరి స్థితిలో ఇక్కడ పోస్టింగ్ ఇ వ్వవద్దని, ఆమెను పూర్తిగా శాశ్వతంగా విధులనుంచి తొల గించాలని, విద్యార్థినీల పొట్ట గొట్టడం, మెనూ ప్రకారం భోజ నం ఇవ్వక పోవడం ఎంతవరకు సమంజ సమని, లక్షలాది రూపాయలు వేతన రూపంలో తీసుకుంటు న్న ప్రిన్సిపాల్ తిరిగి విద్యార్థినీలకు ఇవ్వాల్సిన భోజనం సరుకులు విక్రయించుకోవడం సమంజసం ఇది చట్ట విరుద్ధమని ఇటువంటి నేరాలకు పాల్పడిన వారికి అధికారులు అండగా ని లవకూడదని హితవు పలికారు. వీరి పట్ల అధికారులు కఠినంగా వ్యవహరించాలని గ్రామ స్తులు డిమాండ్ చేశారు. తిరిగి మేడిగూడా ఆశ్రమ పాఠశాల హెచ్ ఎం స్వర్ణలతను విధుల్లోకి తీసుకుంటే ఎంతటి ఆందోళనకైనా సిద్ధంగా ఉన్నామని గ్రామస్తులు హెచ్చరించారు.

## ప్రమాదకరమైన మాంజా సీజ్, డ్రైవింగ్ ట్రాఫిక్ రూల్ పై సమీక్ష : ఎస్సై రాహుల్ గైక్వాడ్






**ఖానాపూర్ జనవరి 10( ప్రజా జ్యోతి) :** సంక్రాంతి సంబరాలు భాగంగా ప్రతి ఏటా గాలిపటాలు (పతంగులు) ఎగురవేసే క్రమంలో భాగంగా యువత విద్యార్థులు వాడే ప్రమాదకరమైన మాంజాను నిషేధించాలంటూ అలాగే ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమాల్ని శనివారం సాయంత్రం ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ నిర్వహించారు నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల ఎస్పీ పత్తిపాక సాయికుమార్ ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ ఆదేశాలతో కార్యక్రమాలు చేపట్టామని ఎస్ఐ రాహుల్ గైక్వాడ్ తెలిపారు ఈ మేరకు బస్టాండ్ సమీపంలో విద్యానగర్లో ట్రాఫిక్ రూల్స్ పై వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం మాంజా అమ్మ లకాలపై వివిధ షాపుల్లో తనిఖీలు చేశారు ఇందులో భాగంగా ఇమ్రాన్ కలెక్షన్స్ బట్టల షాపులో యజమాని ఎండి ఇస్లాం షాప్ నుండి 32 నిషేధించబడిన చైనా మాంజా బెండల్ లను స్వీజ్ చేసి కేసు నమోదు చేశారు ప్రజల ప్రమాదాలను నివారించడమే పోలీస్ ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ప్రజల సైతం పోలీస్ శాఖకు సహకరించి మేలగాలని ఈ సందర్భంగా కోరారు ఇందులో పోలీస్ సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు



## 12 న జాతీయ యువజన దినోత్సవం

**ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయ వంతం చేయండి**

**ఉత్సవ సమితి అధ్యక్షులు పూరి గణేష్**

**జిల్లా ఎస్పీ కలెక్టర్లకు ఆహ్వాన పత్రాలు**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 10, (ప్రజా జ్యోతి):** ఈ నెల 12 న స్వామి వివేకానంద జయంతి ని పురస్కరిం చుకొని అదిలాబాద్ జిల్లా కేం ద్రంలో యువజన ఉత్సవ కా ర్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివేకానంద స్వామి ఉత్సవ స మితి అధ్యక్షులు ఊరె గణేష్, ప్రధాన కార్యదర్శి బాలశంకర్ కృష్ణ లు ఒక సంయుక్త ప్రకటన లో తెలిపారు. స్వామి వివేకా నంధుని జయంతి కార్యక్ర మా లలో ముఖ్య అతిథులను ఉ త్సవ సమితి ప్రతినిధులు శని వారం ఆహ్వానించారు. మహ నీయులు, యుగాపురషుడు యువత,స్ఫూర్తి ప్రదాత స్వా మి వివేకాననందుని మార్గ ద ర్శనంలో యువజన సంఘాల సమితి, సామాజిక కార్యక్రమా లకు పెద్దపిఠ వేస్తూ వారి ఆధ్వ ర్యంలో రెండు సంవత్సరాల క్రితం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని డైట్ మైదానం ఎదురుగా స్వామి వివేకానంధుని 25 అ డుగుల భారీ విగ్రహాన్ని ఏర్పా టు చేసిన సంగతి తెల్సిందే. ప్ర త జనవరి 12 న స్వామి వివే కానంద జయంతి వేడుకలు ని రహిస్తున్న సందర్భంగా ముఖ్య అతిథిగా ఆదిలాబాద్ శాసన సభ్యులు పాయల్ శంకర్, పా ర్లమెంట్ సభ్యులు గోడం నగే ష్, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లను సాధారంగా ఆ ఆహ్వానించారు. స్వామి వివే కానంధుని జయంతి ఉత్సవ సమితి అధ్యక్షులు ఉరే గణేష్, ప్రధాన కార్యదర్శి బాలశంకర్ కృష్ణ, గౌరవ అధ్యక్షులు ఠాకూ ర్ రానప్రాతఫ్ సింగ్, ఆకుల ప్ర వీన్, భీంసేన్ రెడ్డి, మున్నా జై స్వాల్, ఆదిత్య కాండేస్కార్. జోగురవి, రాజు మాస్కె, గణేష్ వర్మ, సంతోష్ తదితరులు పా ల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్య మైన ఇంధనాన్ని అందించాలి

**ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్**

**ఉట్నూర్, జనవరి 10, (ప్రజా జ్యోతి):** వినియోగదారులకు నాణ్య మైన ఇంధనాన్ని అందించా లని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధి కారి యువరాజ్ మర్మాట్ అ న్నారు. శుక్రవారం ఉట్నూర్ కేంద్రంలో ఏర్పాటు చేసిన జి. సి.సి. పెట్రోల్ బంక్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ స్థానిక ప్రజలకు అందుబాటు లో ఉండే విధంగా పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం జరిగిందని, వాహనదారులు ఈ అవకాశా న్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బంకు నిర్వా హకులు నాణ్యత కలిగిన ఇం ధనాన్ని వినియోగదారులకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అ ధికారులు తదితరులు పాల్గొ న్నారు.



# జిల్లాల పునర్ విభజనలో నియోజకవర్గాల, మండలాలు ఒకే జిల్లాలో ఉండేలా చూడాలి




**ఖానాపూర్ జనవరి 10 (ప్రజా జ్యోతి )** తెలంగాణ ప్రజా ప్రభుత్వం గత ప్రభుత్వంలో ఇష్ట రాజ్యం తో పాటు ఇష్టమున్న ఆయా ప్రజాప్రతినిధులకు, ఎమ్మెల్యేలు ఎంపీలు అప్పటి మంత్రులు సన్నిహితులు బంద్ వర్గాలు కోరినట్లుగా జిల్లాలను విభజించారని ప్రజల్లో అనేక విమర్శలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో గల9, 10,జిల్లాలను 33 జిల్లాలుగా చేసి హద్దులు సరిహద్దులు లేకుండా నియోజకవర్గాలు ఒకచోట జిల్లా ఒకచోట సౌకర్యాల కన్నా సమస్యలే ఎక్కువ గా వాటినట్లు ప్రజల్లో ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం 33 జిల్లాలను పది జిల్లాలు క్రోడీకరించి 23 జిల్లాలుగా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయాన్ని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించిన విషయాన్ని పలువురు పలు పలు విధాలుగా చేర్చిస్తున్న నిర్ణయాన్ని ఏకీభవిస్తున్నట్లు తెలుస్తోంది. లి లిఖానాపూర్ నియోజకవర్గ మండలాలు ఒకే జిల్లాలో ఉండే విధంగా కుదించాలి. తెలంగాణ ఉమ్మడి జిల్లాల్లో వెనుకబడిన అడవుల జిల్లాగా అదిలాబాదుకు పేరు ఉంది అయితే ఈ ఉమ్మడి జిల్లాలో 10 నియోజకవర్గాలు ఏర్పడి అందులో ఉమ్మడి జిల్లాలో మారిన జిల్లాలో భాగంగా ప్రస్తుతం నిర్మల్ జిల్లాలో ఖానాపూర్ గిరిజన నియోజకవర్గం ఉంది అయితే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను అదిలాబాద్,ఆసిఫాబాద్, మంచిర్యాల్, నిర్మల్ గా ఏర్పాటు చేశారు ఖానాపూర్ గిరిజన గిరిజననియోజకవర్గంలో 9 మండలాలు కాగా ఇందులో ఖానాపూర్, కడం, పెంబి దస్తురాబాద్, జన్నారం, ఇంద్రవెల్లి ఉట్నూర్,సిరికొండ, మండలంలో కొత్తగా ఏర్పడ్డ మండల తో సహా ఇమిడి ఉన్నాయి ఖానాపూర్ నియోజకవర్గం అదిలాబాద్ నిర్మల్, మంచిర్యాల జిల్లాలకు కొన్ని మండలాలు ఉండడంవల్ల పాలనకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని ఈ ప్రాంతవాసులు ఆరోపిస్తున్నారు ఖానాపూర్, కడం,పెంబి దస్తురాబాద్, పాత తాలూకా నిర్మల్ జిల్లా కాగా జన్నారం మంచిర్యాల జిల్లాలో, ఉట్నూర్ ఇంద్రవెల్లి సిరికొండ మండలాలు ఆదిలాబాద్ కు అను సంధానంగా ఉండడంవల్ల నియోజకవర్గ ప్రజా ప్రతినిధికి మూడు డివిజన్ అధికారులతో పాటు ముగ్గురు జిల్లా కలెక్టర్లు ఎస్పీ,డిఎస్పీలో కలిగి ఉండడం వల్ల పాలనపరంగా ఇబ్బందులు కలుగుతున్నాయి.అయితే ప్రస్తుతం కుదిస్తున్న జిల్లాల్లో భాగంగా ప్రతి నియోజకవర్గాన్ని ఒకే జిల్లాకు చెందిన మండలాలుగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పరిశీలకులు భావిస్తున్నారుఈ దరిమిలా ఖానాపూర్ నియోజకవర్గాన్ని ఒకే జిల్లాలో ఉండేటట్లు చేసేందుకు అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గెడం నగేష్ అధికార పార్టీ ఖానాపూర్ శాసనసభ్యులు జిల్లా పార్టీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్తో సహా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాజకీయపరంగా ప్రజాప్రతినిధులుగా శాసించిన ప్రస్తుత నిర్మల్ జిల్లాకు చెందిన అనుభవశాలు లైన మాజీ రాష్ట్ర కేంద్ర,మంత్రులు సముద్రాల వేణుగోపాల చారి, ఇంద్రకరణ్ రెడ్డిలు. ప్రస్తుతం నిర్మల్ జిల్లాలో ఉన్న నియోజకవర్గాలైన ఖ నిర్మల్, ముధోల్ కు చెందిన శాసనసభ్యులు బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మరో బిజెపి ఎమ్మెల్యే రామారావు పటేళ్లు పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు సేవా సంస్థలు, యువజన సంఘాలు కుల సంఘాలు రైతాంగ సంఘాలు ఏకమై జిల్లాల కుదింపులో నియోజకవర్గాలలో గల మండలాన్ని ఒకే జిల్లాలో ఉండేటట్లు చూసి అవసరమైతే మండలాలను పునర్ విభజన దిశగా కుదించి నియోజకవర్గాల రూపురేఖల్ని కూడా మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ప్రతిపాదిక, క్యాబినెట్ మంత్రివర్గం జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నిరుద్యోగులు స్వయం ఉపాధి అవకాశాలు సద్వినియోగం చే సుకోవాలి

**బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**యువతీలకు నైపుణ్య, శిక్షణ సర్టిఫికెట్ లు ప్రధానం**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 10, (ప్రజా జ్యోతి):** నిరుద్యోగ యువతీ, యువకు లు వివిధ స్వచ్ఛంద సేవా సం స్థలు అందజేస్తున్న స్వయం ఉ పాధి శిక్షణ అవకాశాలను స ద్వినియోగం చేసుకోవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు.స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ శ్రీ శిరిడీ సా యి సేవా సొసైటీ ఆదిలాబాద్ వారి సౌజన్యంతో ఇచ్చోడలో నిర్వహించిన ఉచిత వృత్తి నై పుణ్య శిక్షణా కేంద్రంలో టైలరిం గ్, జర్దోజి ఆరివర్క్, బేసిక్ కం ప్యూటర్ కోచింగ్ పూర్తి చేసుకు న్న 40 మంది యువతీ, యు వకులకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సర్టిఫి కెట్ లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అ నిల్ జాదవ్ హాజరయి సర్టిఫికె ట్ లు అందజేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఇలాంటి శిక్షణా, నైపుణ్య, స్వ చ్ఛంద సేవా కార్యక్రమాలు చే పట్టి యువతకు ఉపాధి, ఉ ద్యోగ అవకాశాలు కల్పిస్తున్న సొసైటీ సభ్యులను ఆయన అభినందించారు. గిరిజన ప్రాం తాల్లో మరిన్ని ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.







# క్రీడలలో గెలుపు ఓటమి సహజం

**-- బోథ్ ఎస్సై శ్రీ సాయి**

**బోథ్, జనవరి 10 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని కౌట బి గ్రామంలో శనివారం అంబేద్కర్ యువజన సంఘం కౌట బి ఆధ్వర్యంలో నిర్వహించిన గంగెల్వార్ విశాల్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన బోథ్ ఎస్సై శ్రీ సాయి. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మందుకు బానిస కావద్దని అన్నారు. యువత క్రీడల్లో ముందు ఉండాలి అని అన్నారు.ఆటల వలన మానసిక ఆనందం,సంతోషం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌటబి గ్రామ సర్పంచ్ ఓరుగంటిస్వామి,మాజీ సర్పంచ్ కొంకటి గంగాధర్, ఇట్టెడిసాగర్ రెడ్డి, జొన్నల ఉషన్న,పాలేపు గోపి, అంబేద్కర్ యువజన సంఘం మేనేజ్మెంట్ సభ్యులు రాష్ట్రపాల్, రాజేందర్, ఏ.జ్ఞానేశ్వర్, పి..జైపాల్, పీ.గంగయ్య, యన్.హరికాంత్,యం.రాజు,పి.హరిప్రసాద్,జీ.శ్రీకాంత్,కరుణాకర్,బి.బం టు,జి.బంటి,దశరథ్,బి.గంగాధర్,గ్రామ ప్రజలు పాలుగొన్నారు.

# సర్పంచుకు సన్మానం



**బోథ్, జనవరి 10 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని అందుర్ గ్రామ సర్పంచ్ పృధ్వీరాజ్ ని శాలువాతో సన్మానించిన మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్. వారి వెంట బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్,మండల మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి,మండల కార్యదర్శి ఎలుక రాజు, పట్టణ అధ్యక్షులు అల్లకొండ ప్రశాంత్, వీ డి సి అధ్యక్షులు అల్లకొండ పోతన్న, సుధీర్ రెడ్డి,సందీప్, బోథ్,సొనల మండల బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# రుయ్యాడి ఇన్చార్జి సర్పంచ్ గా ఉడుగు రాకేష్

**తలమడుగు, జనవరి 10, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా తలమడు గు మండలం రుయ్యడి గ్రామ పంచాయతీ ఇన్చార్జి సర్పంచ్ గా ఉడుగు రాకేష్ నియమితు లయ్యారు. ఉప సర్పంచ్ గా కొ మ్ము వెంకటేష్ లు గ్రామపం చాయతీ కార్యాలయంలో గ్రా మస్తుల సమక్షంలో బాధ్యత లు తీసుకున్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత మొదటిసారి దళిత బిడ్డని సర్పంచ్ గా ఎ న్నుకున్నందుకు కాంగ్రెస్ పార్టీ కి, మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి కి గ్రామ దళిత సంఘ నా యకులు కృతజ్ఞతలు తెలిపా రు.ఈ కార్యక్రమంలో వార్డు స భ్యులు ఎస్ రమాకాంత్. జె విజయ ఉత్తమ్, ఎన్. రజిత అశోక్, సెక్రటరీ రాములు, జి. సంజీవరెడ్డి, జి.గంగన్న. పి కాం తారావు, జి. భూమారెడ్డి. టీ గంగారెడ్డి, ఎల్. ప్రవీణ్ రెడ్డి, జిఅబశ్రీశ్రీ.సాంబశివ్, చెన్నాలసాయి. దీవాకర్.టి. బాలాజీ.ఎం వెంకట్ రెడ్డి, బి. గంగన్న, పి గంగన్న, జి.భూమన్న పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ జాతీయ గ్రా మీణ ఉపాధి హామీ చట్టాన్ని పు నరుద్ధరించాలి



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 10, (ప్రజా జ్యోతి):** మహాత్మా గాంధీ జాతీయ గ్రాఅబశ్రీశ్రీ మీణ ఉపాధి హామీ చట్టం స్థా నం లో కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకు వచ్చిన వి బి'-గ్రామ్ -జి చట్టం ద్వారా గ్రామీణ ప్రజ ల జీవితాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోందని కాంగ్రె స్ నాయకులు బాలూరి గోవర్ధ న్ రెడ్డి మండిపడ్డారు. ఏఐసీసీ (ఏఐసీసీ), టీపీసీసీ (టిపిసిసి) పిలుపు మేరకు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నరేష్ జాదఅబశ్రీశ్రీ వ్ ఆదేశాల మేరకు శనివారం డీసీసీ కార్యాలయంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు. 2005 లో యూపీఏ ప్రభుత్వం గ్రామీణ పేదలకు, కూలీలకు బ తుకు భరోసా ఇస్తూ తెచ్చినఅబశ్రీశ్రీ ఈ చట్టాన్ని కేంద్రం కొత్త చట్టం (విబిజి రామ్ జి )తో నాశనం చేయాలని చూస్తోందని గోవర్ధ న్ రెడ్డి విమర్శించారు. ఈ కొత్త చట్టం వల్ల కలిగే నష్టాలను ఆ యన వివరించారు. గతంలో పని అడిగిన 15 రోజు ల్లోపు పని కల్పించడం చట్ట పరమైన హక్కుగా ఉండేది, కానీ కొత్త చట్టం ఆ హక్కును కాల రాస్తోంది అని అన్నారు

**అధికారాల కేంద్రీకరణ :**

గ్రామ సభలకు, పంచాయ తీ లకు ఉన్న అధికారాలను లాగే సుకుని, ఢిల్లీ నుండి నిర్ణయా లు తీసుకునేలా మార్పులు చే శారు.

**రాష్ట్రాలపై ఆర్థిక భారం**

కేంద్రం వాటాను 100% నుండి 60 శాతానికి తగ్గించి, మిగతా 40%భారం రాష్ట్రాల మీద మో పడం వల్ల నిధుల కొరత ఏర్ప డి పనులు ఆగిపోయే ప్రమా దం ఉంది.

**గాంధీ పేరు తొలగింపు**

పథకం నుండి 'మహాత్మా గాంధీ' పేరును తొలగించడం జాతిపితను అవమానించడ మేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతి రేకంగా జిల్లా వ్యాప్తంగా డీసీసీ అధ్యక్షులు డా నరేష్ జాదవ్ నాయకత్వం లో 'ఎం జి ఎన్ ఆర్ ఈ జిఎ బచావో సంగ్రామ్ణ పేరుతో భారీ ఉద్యమాన్ని చేప డుతున్నట్లు గోవర్ధన్ రెడ్డి అ న్నారు. ఈ కార్యక్రమం లో ఆ యన తో పాటు కిసాన్ కాం గ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ శ్రీ కాంత్ రెడ్డి, జిల్లా ఓబీసీ చైర్మన్ అంబకంటి అశోక్, ఐఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు ముని గేలా నర్సింగ్, మాజీ డీసీసీబీ చైర్మన్ ముడుపు దామోదర్ రెడ్డి, ఆదిలాబాద్ టౌన్ ప్రెసిడెంట్ గుడిపెల్లి నగేష్, ఆదిలా బాద్ మండల్ అధ్యక్షులు దుఅబశ్రీశ్రీ బే సంజయ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ నహిద్, యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రె సిడెంట్ అర్ఫాత్ ఖాన్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ రూపేష్ రెడ్డి, మావల గ్రామ సఅబశ్రీశ్రీ ర్పంచ్ చంద్రశేఖర్, కన్య ప్రభాక ర్ రెడ్డి,అమృత్, మధుకర్, సంగీత మందాకిని, కాంగ్రెస్ నా యకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

# మాతా శిశు మరణాల నివార ణే లక్ష్యం

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 10, (ప్రజా జ్యోతి):** మాతా శిశు మరణాలను పూ ర్తిగా అరికట్టడమే లక్ష్యంగా వైద్యులు, సిబ్బంది పనిచె య్యాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. శనివారం స్థా నిక రిమ్స్ ఆసుపత్రిలోని సమా వేశ మందిరంలో వైద్యాధికా రులు, స్టాఫ్ నర్సులు, వివిధ విభాగాల అధికారులతో ఆయ న సమీక్షా సమావేశం నిర్వ హించారుఅబశ్రీశ్రీ.ముందుగా ప్రసూతి వైద్య సేవలు, టీఫా స్కానింగ్, 108 వాహన సేవలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని, ఈ సంవఅబశ్రీశ్రీ త్సరంలో మత శిశు మరణా లను పూర్తిగా నివారించి, సంక ల్ప ప్రాజెక్ట్ ద్వారా 2027 నాటి కి నవజాత శిశువుల మరణా ల రేటును సింగిల్ డిజిట్‌కు తగ్గించాలన్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని. తల్లీబిడ్డల ప్రాణాలను కాపాడ టానికే అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మాతా శిశు మరణాలను పూర్తిగా అరికట్ట డమే లక్ష్యంగా వైద్యులు, సిబ్బంది పనిచెయ్యాలని ఆదేశించారు. రిమ్స్ ఆసు పత్రి కి వచ్చే గర్భిణీల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మా తా శిశు మరణాలు సంభ విం చకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు ఆసుపత్రిలో చేరిన ప్పటి నుండి, డెలివరీ చేసే ముంష కృదు, ప్రసవ సమయంల, ప్రసవం జరిగిన తర్వాత కూడా నిరంతర వైద్య పర్యవేక్షణ ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. కార్డియాలజీ, రేడియాలజీ, గైనకాలజీ విభాగాలు పరస్పర సహకారంతో పనిచేయాలన్నారు. గర్భస్థ శిశువు ఆరోగ్య పరిస్థితిని అంచనా వేయడానికి టిఫా, ాదీ+ స్కానింగ్ లు అత్యంత కీలకమని, దీనిపై రేడియాలజీ విభాగం అప్రమత్తంగా ఉండాలని, డీఎంహెచ్ఓ, రేడియాలజీ విభాగాలు పటిష్ట నిఘా ఉంచాలన్నారు. స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, ాచీజ కేసులు, హాజరు, ఇతర సమస్యలను పరిష్కారానికి హెచ్ఓడీలు, డ్యూటీ డాక్టర్లు, పీజీలు, సీనియర్ రెసిడెంట్లు సమన్వయంతో పని చేయాలన్నారు. అత్యవసర సమయాల్లో 108 వాహన సేవలు సకాలంలో అందేలా చేసుకోవాలని సూచించారు. వైద్యులు, స్టాఫ్ నర్సులు తమ వృత్తి పట్ల అంకితభావంతో పనిచేస్తూ, రోగులకు భరోసా కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, అదనపు వైద్యారోగ్య శాఖ అధికారి సాధన, వైద్యులు అనంత రావు, దీపక్, రేడియాలజీ విభాగాధిపతి కళ్యాణ్ రెడ్డి, స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# పోలీస్ హెడ్ క్వాటర్స్ లో సంక్రాంతి సంబరాలు

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 10, (ప్రజా జ్యోతి):** భోగి మంటలు వెలిగించి సిబ్బందికి శుభాకాంక్షలు తెలి పారు నిత్యం విధులతో ఉండే పోలీసు సిబ్బందికి విశ్రాంతిని కల్పించే విధంగా ఈ ఉత్సవా ల నిర్వహణ జరిపారు. లి రాను న్న సంక్రాంతి సందర్భంగా ఆది లాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీసు సిబ్బందికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీసు హెడ్ క్వా ర్టర్స్ లోనే ముందుగా సిబ్బంది సమక్షంలో సంక్రాంతి సంబరా లను నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పోలీసు సిబ్బంది అధి కారులు కిందిస్థాయిలోని పై స్థాయి అధికారులు సంతోషంగా కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ సంబరా లను జరుపుకున్నారు. స్వయం గా జిల్లా ఎస్పీ అధికా రులు సిబ్బంది సమక్షంలో పతంగులైన ఎగురవేసి సంక్రాంతి ఉత్సవాలను ప్రారంభించారు. జిల్లా ప్రజలందరికీ చైనా మాంజా వినియోగించకుండా ఉండాలని సూచించారు. నిర్వహించిన ముగ్గుల పోటీలో విజేతలుగా నిలిచిన మహిళ పోలీసు సిబ్బందికి అభినందనలు తెలియజేసి, బహుమతులను అందజేశారు. సిబ్బంది సమక్షంలో భోగిమంటలు వెలిగించి రానున్న పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు కాజల్ సింగ్, బి సురేందర్రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సిఐలు ఎస్ఐలు పోలీసు సిబ్బంది మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# అనర్హులకు కోత అర్హులకు అక్రెడిటేషన్ కార్డులు

**నిర్మల్, జనవరి 10 (ప్రజాజ్యోతి):** జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు భారీగా తగ్గిస్తున్నట్లు వస్తున్న వదంతుల్లో ఎలాంటి వాస్తవం లేదని, అయితే ఎంతో గౌరవప్రదమైన అక్రెడిటేషన్ కార్డులను దుర్వినియోగం చేస్తున్న వారి ఆగడాలకు మాత్రం ఖచ్చితంగా బ్రేక్ వేసి, అర్హులైన జర్నలిస్టులందరికీ కార్డులు అందించేలా పగడ్బందీ చర్యలు చేపడతామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేసారు. సచివాలయంలోని తన ఛాంబర్ లో, మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, సమాచార శాఖ కమిషనర్ ప్రియాంక, ముఖ్యమంత్రి చీఫ్ పిఆర్ఓ మల్సూర్ లతో కలిసి నిర్వహించిన జర్నలిస్టు సంఘాల ప్రధాన బాధ్యుల సమావేశంలో మాట్లాడారు. 252 జీవో లో కొన్ని లోటు పాట్లపై జర్నలిస్టు సంఘాలు చేస్తున్న సూచనలను పరిగణలోకి తీసుకొని వాటిని సరిచేసేందుకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ మాట్లాడుతూ, గతంలో డెస్క్ జర్నలిస్టులందరికీ కాకుండా, కొందరికే న్యాయం జరిగేది, ప్రస్తుతం అలా కాకుండా, బస్ పాస్ లతో సహా ప్రభుత్వం కల్పించే ప్రతి సంక్షేమ పథకం రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులనే తేడా లేకుండా, ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి డెస్క్ జర్నలిస్టుకు వర్తింపజేసేలా జీవో లో స్పష్టత ఇవ్వాలని కోరారు. కేబుల్ టీవీ ఛానెల్స్ కు సంబంధించి, జీవో లో నెలకొన్న అస్పష్టతను తొలగించాలని విజ్ఞప్తి చేసారు.గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు మండలానికి ఒకటి కాకుండా, ప్రధాన డేట్ లైన్ లను గుర్తించి, వాటి ప్రకారం అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలన్నారు. చిన్న పత్రికలకు గ్రేడింగ్ ఆధారంగా జిల్లాల్లో కూడా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలన్నారు. ప్రధాన పత్రికలు, శాటిలైట్ న్యూస్ ఛానెల్స్ కు కార్డుల కుదింపు జరగకుండా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు,



వీడియో జర్నలిస్టులకు, కెమెరా జర్నలిస్టులకు వారి కార్యాలయాల సిఫారసుల మేరకు అందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ చెయ్యాలన్నారు.రాష్ట్రంలో ఉర్దూ అధికార భాషా కనక, ఇతర భాషల సర్క్యులేషన్ లతో, గ్రేడింగ్ లతో వాటిని పోల్చకుండా, ఉర్దూ పత్రికలు సర్క్యులేట్ అవుతున్న ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక కేటగిరి క్రింద జిల్లా, మండల స్థాయిల్లో ఉర్దూ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేలా జీవో లో పొందుపర్చాలని కోరారు.వెటరన్, ఫ్రీలాన్స్ జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులు పొందడానికి, జీవో లో పేర్కొన్న వృత్తి అనుభవాన్ని కొంత తగ్గిస్తూ సవరించాలని విరాహత్ అలీ కోరారు. టీ యూ డబ్ ల్యూ జె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ మాట్లాడుతూ, అక్రెడిటేషన్ కార్డులకు ప్రభుత్వం కోత పెడుతుందని జర్నలిస్టుల్లో జరుగుతున్న చర్చకు ఇవాళ్టి సమావేశం ఫుల్ స్టాప్ పెడుతుందన్నారు. అక్రెడిటేషన్ కార్డులతో పాటు జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఆరోగ్య పథకం, ఇళ్ల స్థలాలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రిని కోరారు. ఇంకా ఈ సమావేశంలో టీయుడబ్ల్యూజే-ఐజేయు అనుబంధ సంస్థలైన చిన్న,మధ్య తరగతి పత్రికల సంఘం బాధ్యులు యూసుఫ్ బాబు, అశోక్, ఫోటో జర్నలిస్టుల సంఘం బాధ్యులు గంగాధర్, కె.ఎన్.హరి, వీడియో జర్నలిస్టుల సంఘం బాధ్యులు నాగరాజు, హరి, ఉర్దూ జర్నలిస్ట్ ఫెడరేషన్ బాధ్యుడు గౌస్ మోహియుద్దీన్, మహిళా జర్నలిస్ట్ విభాగం బాధ్యురాలు వాకాటి మంజుల లతో పాటు ఆయా ప్రధాన జర్నలిస్టు సంఘాల రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆహార పదార్థాల నాణ్యతలో ఎలాంటి రాజీ పడొద్దు



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 10, (ప్రజా జ్యోతి):** ఉమ్మడి జిల్లాలోని గిరిజన సం క్షేమ హాస్టల్లో గురుకులాలలో చదువుతున్న విద్యార్థుల వి ద్యార్థులకు సరఫరా చేసే ఆహా ర పదార్థాలు, సరుకుల నా ణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దు అని, నాణ్యత ప్రమాణాలను పాటించని గుత్తేదారులను బ్లాక్ లిస్ట్ చే యటానికి కూడా వెనకాడబో ము అని ఐటిడిఏ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మట్ ఐఏఎస్‌స్పష్టం చేశారు.గిరిజన సంక్షేమ వసతి గృహలకు అవసరమైన ఆహార పదార్థాలు సరఫరా చేయటాని కి కావలసిన గుత్తేదారులను ఖరారు చేయటానికి గిరిజన సహకార సంస్థ (జీసీసీ) డివిజ నల్ మేనేజర్ గుడిమళ్ల సందీ ప్ కుమార్ ఆధ్వర్యంలో ధరల నిర్ణయం కమిటీ సభ్యుల సమ క్షం లో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ - పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకున్న గుత్తేదారు ల ఆహారపదార్థాల నమూనా లు కమిటీ పరిశీలించి నిర్ణయం తీసుకున్నారు. ప్రతి ఐటమ్ విషయం లో ప్రాజెక్ట్ అధికారి కల్పించుకొని నమూనాలు పరిశీలించి ధరలు నిర్ణయించా రు.రెండు తెలుగు రాష్ట్రాల నుండి 15 మంది గుత్తేదారులు ఈ టెండర్ లలో పాల్గొన్నారు. ఈ ధరల నిర్ణయం కమిటీ కన్వీ నర్, జీసీసీ డివిజనల్ మేనేజర్ గుడిమళ్ల సందీప్ కుమార్, స భ్యులు ఆదిలాబాద్ జిల్లా గిరి జన సంక్షేమ అధికారి జాదవ్ అంబాజీ, జీసీసీ సీనియర్ మేనేజర్లు సంతోష్ కుమార్, తారా చంద్, జీసీసీ మేనేజర్లు గులాబ్ సింగ్, లక్ష్మణ్, రమేష్, ఇస్తారి, మనోహర్, సహాయ గిరిజన సంక్షేమ అధికారులు సదానందం, శ్రీనివాస్ మరియు వసతి గృహల వార్డెన్ లు పాల్గొన్నారు.





# జైనథ్ ఆలయ అభివృద్ధి కోసం రూ .1.50 లక్షల మంజూరు

**అధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే సమీక్ష**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 10, (ప్రజా జ్యోతి):** ప్రాచీన జైనథ్ శ్రీ లక్ష్మీ నారాయణస్వామి ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేయడం జరుగుతుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అ న్నారు.ఆలయం తో పాటు కోనేరు అభివృద్ధి కోసం రూ. 1 .50 లక్షలు మంజూరు అయిన నేపథ్యంలో శనివారం ఆలయ కమిటీ సభ్యులు, అధికారుల తో కలిసి ఆయన సమీక్షించా రు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలతో పాటు కోనేరు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే పాయల్ శంకర్ మాట్లాడు తూ నియోజకవర్గంలో అభివృ ద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు తాను పాజిటివ్ గా ఆలోచించ డం జరుగుతుందన్నారు. కానీ కొందరు రాజకీయ నాయకులు ప్రతి కార్యక్రమాన్ని నెగటివ్ గా తీసుకొని దుష్ప్రచారం చేస్తు న్నారని అన్నారు. కొందరు రా జకీయాల్లో ఎదుట వారిని తిడి తేనే హీరోలు అవుతారని భ్రమ లో ఉన్నారని, అలాంటి రాజ కీయాలతో నష్టమే కానీ లాభం ఉండదన్నారు. ఈసారి ఆల య అభివృద్ధికి మంజూరైన కో టి 50 లక్షలతో పాటు రానున్న రోజుల్లో మారీ కొన్ని నిధులు మంజూరులో చేసేందుకు తన వంతుగా కృషి చేయడం జరు గుతుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్, అధికారులు, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొ న్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలి

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 10, (ప్రజా జ్యోతి):** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా రెపరెపలడాలని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ జిల్లా పార్టీ కార్యా లయంలో శనివారం జరిగిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎంపీ గోడం నగేష్, పార్టీ జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్ తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు మున్సిపల్ ఎన్నికల గెలుపు పై దిశా నిర్దేశం చేశారు. ఈ మేర కు ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ గత 10 ఏళ్ల బీ ఆర్ఎస్ కాలంలో, ప్రస్తుత రెం డేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సి పల్ లో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడి అన్న చందంగా మారిందన్నారు. ఎ న్నో ఏళ్ళుగా పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న రైల్వే వంతెన సమస్యను కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలుపరిష్కరించలేకపోయారని పెద్దవా చేశారు. కేంద్ర ప్రభు త్వ సహకారంతో ఎంపీ గోడం నగేష్ ప్రోత్సాహంతో ఈ సమ స్యను పరిష్కరించడం జరి గిం దన్నారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం ద్వారా కోట్ల రూపాయలను వెచ్చించి వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. ఇదే స్పూర్తితో ప్రజలు సైతం బిజెపి ని ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నా రు. కావు న రానున్న ఎన్నికల్లో అన్ని వా ర్డుల్లో బిజెపి గెలుపు ఖాయమ ని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భారతీయ జనతా పార్టీ నా యకులు తదితరులు పాల్గొ న్నారు.

